ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 07.02.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 318 పేజీలు:10 | ₹5

@prathipaksham | prathipaksham tv

నేటి నుంచి టీ20 వరల్డ్ కప్

తుది జట్టులోకి సిరాజ్

10




వైభవ్ విధ్వంసం

ప్రపంచ విజేత 'యువ భారత్'

పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత యువ జట్టు టైటిల్ కొట్టింది. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన కుర్రాళ్లు భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది.



...:: 10లో



కేసీఆర్ దత్తపుత్రుడు కిషన్ రెడ్డి

కాళేశ్వరం అవినీతిలో అందుకే అరెస్టు చేయటం లేదు

మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దత్తపుత్రుడు కాబట్టే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో ఆయనను అరెస్టు చేయటం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్లను అరెస్టు చేసి జైలుకు పంపి కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటలలో అరెస్టు చేస్తామని జిల్లా ఎంపీ అరవింద్ సవాల్ చేస్తే తాము కేసును సీబీఐకి పంపి ఆరునెలలు అవుతున్నఎందుకు అరెస్టు చేయటంలేదని ప్రశ్నించారు.

- ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధికి 1,045 కోట్లు ఇచ్చాం
- అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురాలి
- జిల్లాకు ఎయిర్ పోర్ట్ తెచ్చే బాధ్యత మాదే
- నా గుండెలో ఈ జిల్లాకు ప్రత్యేక స్థానం
- బర్దిపూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్

ఫిబ్రవరి 6 : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కల్వకుంట్ల కిషన్ రావుగా సీఎం అభివర్ణించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం బర్దిపూర్ గ్రామ శివారులో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం కూలేశ్వరంగా మరిందన్నారు. ఈ అవినీతిలో కేసీఆర్ హరీష్ రావు లను కాపాడుతున్న కిషన్ రెడ్డిను జనజీవన స్రవంతిలోకి తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రరావుకు సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్ 10 సంవత్సరాలు పాలిస్తే ప్రధాని నరేంద్ర మోదీ 13 సంవత్సరాలుగా పాలిస్తున్నారు. నిజామాబాద్ లో రెండుసార్లు బీఆర్ఎస్ మేయర్ ఉన్నారు. నిజామాబాద్

...:: మిగతా 2లో

మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి

అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

ఎమ్మెల్యేల అనర్హతకు కేసు సుప్రీంకోర్టు విచారణ .. మూడు వారాలకు కేసు వాయిదా





ప్రతిపక్షం నేషనల్‌బ్యూరో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో శుక్రవారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూలంగా)


...:: మిగతా 2లో



మీకు అనువైన పద్ధతులనే ఎంచుకొండి

తమకు అనువుగా అనిపించే పరీక్షల ప్రిపరేషన్ పద్ధతిపై నమ్మకం ఉంచాలని విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బలమైన ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయం సాకారం అవుతుందని ఆయన తెలిపారు.

9



పాకిస్తాన్ మసీదులో ఆత్మాహుతి దాడి

పాకిస్థాన్ ఇస్లామాబాద్‌లోని షెహజాద్‌లో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. షియా మసీదు లోపల జరిగిన పేలుడులో దాదాపు 31 మంది మరణించగా, 169 మంది గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

9



హైదరాబాదు అభివృద్ధికి రూ. 20 వేల కోట్లు

- ప్రపంచంలో మేటి నగరాలతో మహానగరం పోటీ
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- క్రెడాయ్‌ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 6: హైదరాబాదు మహా నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు

...:: మిగతా 2లో

బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా?

- మాధవ్ రెడ్డి పిటిషన్ వెనుక పెద్ద కుట్ర
- ఈ కేసు వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉందని స్పష్టమవుతోంది
- మాధవ్ రెడ్డి హరీష్ రావుకు అత్యంత సన్నిహితుడు
- ఆయన పర్సనల్ లాయర్ ద్వారానే ఈ పిటిషన్
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 6: బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు పిటిషన్ వేసిన బుట్టంగారి మాధవ్ రెడ్డికి బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం ద్వారా బీసీలకు వ్యతిరేకమన్న తన వైఖరిని బీఆర్ఎస్ అధికారికంగా ప్రకటించినట్లయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్ లో ఆమె బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీలకు

...:: మిగతా 2లో





ఇండియాపై దాడులు చేస్తాం..

లష్కరే తొయిబా తీవ్రవాద సంస్థకు చెందిన కీలక నేత ఇండియాకు హెచ్చరికలు జారీ చేశాడు. లష్కర్ అగ్రనేతల్లో ఒకడయిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ నఖ్వీ ఒక కార్యక్రమంలో ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు. కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని బహిరంగంగా ప్రకటించాడు.

9

మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్
- నవరణే ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది
- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వ్యంగ్యంగా విమర్శించారు. రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై ఆయన స్పందించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో

...:: మిగతా 2లో





గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ఇన్‌చార్జ్ ప్రభాకర్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవానులు మరణించారు. గడ్చిరోలి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతాబలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసుల సహాయంలో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా బలగాలపైకి

...:: మిగతా 2లో

నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు

- ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకం
- రాజకీయ లబ్ధీ కోసం ముస్లింలను రెచ్చగొడుతున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

ఉత్తర తెలంగాణ, ఫిబ్రవరి 6: తాను ముస్లింలకు వ్యతిరేకం కానే కాదని, ముస్లింలను వెనుకబాటుకు గురిచేస్తున్న ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకినని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటిలోనూ ముస్లింలు లబ్దిదారులుగా ఉన్నారని చెప్పారు. కావాలని ఎంఐఎం, కాంగ్రెస్ వంటి పార్టీలు రాజకీయ లబ్ది కోసం ముస్లింలను రెచ్చగొడుతూ వెనకబాటుకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని పాతబజార్, కాపువాడ ఏరియాల్లో 55, 37 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు గుగ్గిళ్లపు మంజుల రమేశ్, గూడూరి ఏపీపీ చంద్ర లను గెలిపించాలని అభ్యర్థిస్తూ బండి సంజయ్ కుమార్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తాను చిన్నప్పుడే పాతబజార్, కాపువాడలోనే పుట్టి పెరిగానంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. 'అక్కడున్న ముస్లింలను ఉద్దేశించి "నేను, బీజేపీ ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కాదు. కానీ ముస్లింలను భయపెట్టి వాళ్ళను కంట్రోల్లో పెట్టుకునే ఎంఐఎంను మాత్రం వ్యతిరేకిస్తా. ముస్లింలలో కూడా చాలా పేద వాళ్ళు ఉన్నారు. మోడీ సర్కార్ వాళ్లకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టింది. సంక్షేమానికి పాటుపడింది. మోదీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలతో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. పేదరికంలో ఉన్న ముస్లింలకు కచ్చితంగా నా వంతు సహకారం అందిస్తాను. ముస్లిం మహిళల బాధలు చూసి ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసినం."అని భరోసా ఇచ్చారు.





మా ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ము లేదు

ప్రధాని నరేంద్రమోదీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు.

9

మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఏలేటి ధిక్కరణ పిటిషన్‌ను కూడా విచారిస్తాం

బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా?

మొదటిపేజీ తరువాయి

విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేశాయని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి చివరకు బిల్లు వచ్చేలా చేశామని కవిత గుర్తు చేశారు. అలాంటి బిల్లును అడ్డుకునేందుకు బుట్టంగారి మాధవ్ రెడ్డి సహా మరికొందరు కోర్టులో పిటిషన్ వేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. ఆ పిటిషన్ వేసిన వ్యక్తికే ఇప్పుడు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం చూస్తే, ఈ కేసు వెనుక ఒక్క వ్యక్తి కాకుండా మొత్తం బీఆర్ఎస్ పార్టీ ఉందన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. "తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీల నోటికాడి బుక్కను గుంజుకునే ప్రయత్నం చేసిన వ్యక్తికి పార్టీ టికెట్ ఇవ్వడమే బీఆర్ఎస్ బీసీలపై పెట్టిన రాజముద్ర" అని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాధవ్ రెడ్డి హరీష్ రావుకు అత్యంత సన్నిహితుడని, హరీష్ రావు పర్సనల్ లాయర్ ద్వారానే ఈ పిటిషన్ వేయించారని అప్పట్లో అనుకున్నామని తెలిపారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ఈ వ్యవహారానికి పార్టీ పెద్దలందరి అండ ఉందన్న అనుమానం నిజమవుతోందని చెప్పారు. బీఆర్ఎస్ బీసీల విషయంలో ఎప్పుడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కవిత విమర్శించారు. పార్టీ స్థాయిలో బీసీ అంశాలపై ఒక్క సమావేశం కూడా పెట్టలేదని, బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ పేరుతో మాత్రమే ముసుగేసిన సమావేశాలు పెట్టారని ఆరోపించారు. జనగణన అంశంలో ప్రజలను గందరగోళానికి గురిచేసి, ఆ తర్వాత మళ్లీ డిమాండ్ చేయడం రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి "నవ్విపోదురుగాక నాకేటీ సిగ్గు" అన్నట్లుగా ఉందని కవిత ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరికేపూడి గాంధీని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమించడం ప్రజల తీర్పును ఘోరంగా అవమానించడమేనని అన్నారు. పార్టీ పరంగా లేఖ ఇచ్చి మరీ ఆయనను కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా నియమించారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా ప్రకటించిన ప్రకాశ్ గౌడ్, తెల్లం వెంకట్రావులను కూడా కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపై నిజంగా నమ్మకం ఉంటే అరికేపూడి గాంధీని ఇన్‌చార్జ్ పదవి నుంచి తొలగించాలని, స్పీకర్ ఇప్పటికైనా ఆయనపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేసిన కవిత, రెండు బడ్జెట్లలో కలిపి ఏడువేల కోట్ల నిధులు కూడా కేటాయించలేదని ఆరోపించారు. త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో అయినా బీసీ సబ్ ప్లాన్‌పై గంభీరంగా కసరత్తు చేసి హామీలను సవరించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసిందన్న కారణంతోనే ఉద్యమకారులు కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ కాంగ్రెస్ కూడా వారికి న్యాయం చేయడం లేదని కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి సింహం గుర్తుపై పోటీ చేస్తున్నట్లు వెల్లడించిన కవిత, తమ మాదిరిగానే ప్రశ్నించే సీపీఎం, న్యూ డెమాక్రసీ, స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో మర్యాదపూర్వక రాజకీయాలు ఉండాలని ఆకాంక్షించారు. విమర్శలకు కూడా ఒక హద్దు ఉంటుందని, ఒక జాతిని అవమానించే వ్యాఖ్యలను ఎవరూ హర్షించరన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై మాట్లాడుతూ, చిన్న చేపలను పట్టుకొని పెద్ద చేపలను వదిలేసే ప్రయత్నం జరుగుతోందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసును టీవీ సీరియల్‌లా సాగదీయకుండా ఎప్పుడు తుది దశకు తీసుకొస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, నాయకులు నవీన్ చారి, భవానీ వేముల, శ్రీకాంత్ గౌడ్, ఇస్మాయిల్, కొట్టాల యాదగిరి, లలిత యాదవ్ పాల్గొన్నారు.

మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

ఆ పుస్తకం ప్రచురించలేదని ఎలా చెబుతారు?

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బంది పడిందని ఖర్గే ప్రశ్నించారు. "నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండు సార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.



గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

కాల్పులకు తెగబడ్డారు. దాంతో భద్రతా బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఈ నేపథ్యంలో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఇద్దరు జవాన్లు సైతం మృతి చెందారని చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో మూడు ఏకే 47 తుపాకీలతోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ఇన్‌చార్జ్ ప్రభాకర్ మృతి చెందారని చెప్పారు. అతడిపై రూ. 25 లక్షల రివార్డు ఉందని తెలిపారు. తెలంగాణలోని కామారెడ్డి అతడి స్వస్థలమని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే వేలాది మంది మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

"



ఆసియా కప్‌లో భారత జట్టు తీరుతో మేమేం బాధపడలేదు. అయితే హ్యాండ్‌షేక్, ట్రోఫీ నిరాకరించడం వంటివి జరగకూడదు. ఇలాంటి సంఘటనలు జరగడం ఆటకు మంచిది కాదు. టీ20 వరల్డ్‌కప్‌లో మాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఐసీసీ టోర్నమెంట్లలో ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే.

- పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా

కేసీఆర్ దత్తపుత్రుడు కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నగరం మురికి కూపంగా మారింది. ఇక్కడ సమస్యలు పరిష్కరించలేదు. జిల్లా ఎంపీ అరవింద్ కు ప్రధాని మోదీ వద్ద పరపతి ఉంటే ఎందుకు నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయలేదని, ఇక్కడ ఎందుకని బీజేపీ కార్పొరేటర్ లను గెలిపించాలని ప్రశ్నించారు. బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ పార్టీని ఈ ఎన్నికలలో బొంద పెట్టాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం అని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆ రెండింట్లో ఏ పార్టీకి ఓటు వేసినా మూసీ నదిలో వేసినట్లేనని వాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక 70వేల మంది ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. తమను ప్రశ్నించిన వారు వస్తే లెక్కపెట్టి చూపిస్తానని, 70వేలలో ఒక్క తల తగ్గినా తన తల తీసుకుంటానని అన్నారు. తాము ఉద్యోగాలు ఇస్తే కాళ్లలో కట్టె పెట్టేందుకు కోర్టుల్లో కేసులు వేశారన్నారు. నిన్న గ్రూప్-1 విషయంలో హైకోర్టు వారికి చెంప చెల్లు మనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ జిల్లా అభివృద్ధి బాధ్యత నాది నా గుండెలో ఈ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. 100 శాతం ఈ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని స్పష్టం చేశారు. జిల్లాకు ఎయిర్ పోర్ట్ తీసుకువచ్చే బాధ్యత మాపై ఉందన్నారు. 2023 లో పీసీసీ అధ్యక్షుడిగా తాను, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహేష్‌కుమార్ గౌడ్ ఇద్దరం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చామని, 2028లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తాను కలిసి అధికారంలోకి తీసుకొస్తామని, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చి దిద్దుతామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఇటీవల తనను రేవంతుద్దీన్ వ్యాఖ్యానించారని, అయినా తనకు బాధ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. అనంతరం జిల్లాలో ఇటీవల విధి నిర్వహణలో అమరులైన కానిస్టేబుల్ ప్రమోద్, ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి రూ.కోటి పరిహారం చెక్కులను అందించారు.

నిజామాబాద్ జిల్లాపై సీఎం వరాల జల్లు

అన్ని కులాలు, అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింతగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో వేర్వేరుగా నిర్మించనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులకు సీ.ఎం శంకుస్థాపన చేశారు. అలాగే, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్‌వాయి లో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులకు, రూ.600 కోట్లతో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు, తెలంగాణ యూనివర్సిటీలో రూ. 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం (అడ్మిన్ బిల్డింగ్), సీఎస్‌ఈ భవనం విస్తరణకు సంబంధించిన పనులకు, రూ. 21 కోట్లతో రోడ్ల నిర్మాణం, విస్తరణ తదితర పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీలో రూ. 18 కోట్లను వెచ్చిస్తూ నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ కు ప్రారంభోత్సవం చేశారు. 1614 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 200 కోట్ల విలువ చేసే చెక్కును పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను సీ.ఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన నిజామాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నిజామాబాద్ గడ్డ మీద నుండే ప్రజాకవి దాశరథి నా తెలంగాణా కోటి రతనాల వీణ అని నినదించారని గుర్తు చేశారు. ఇదే జిల్లా నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు వంటి నిజాయితీ కలిగిన మచ్చ లేని నాయకులు ఉన్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు ఎయిర్ పోర్ట్ తెస్తామని, ప్రాణహితచేవెళ్ళ 21(ఎ) ప్యాకేజీ పనులను పూర్తి చేయించి 2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. బహిరంగ సభలో వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అర్కల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో త్వరలో
పామాయిల్‌ఫ్యాక్టరీ తెరుస్తాం : మంత్రి తుమ్మల

రాష్ట్రంలో వ్యవసాయం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పామాయిల్‌సాగు గతంలో లక్ష ఎకరాలలో ఉంటే ప్రస్తుతం మూడు లక్షల ఎకరాలలో సాగు అవుతుందని, ఈ పంట దేశంలోనే తెలంగాణ ముందుందని మంత్రి అన్నారు. పామాయిల్ సాగులో నిజామాబాద్ జిల్లాను ముందుంచుతామని తెలిపారు. ఈ జిల్లాతో పాటు ప్రతి జిల్లాలలో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేశామన్నారు. సన్న ధాన్యం పండించిన రైతాంగానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని చెప్పారు. ఎన్ని కష్టాలు వచ్చినా మహిళ పథకాలు ఆగవన్నారు.

21 ఏ ప్యాకేజీ పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని ప్రణయ్తు చేవెళ్ల ప్రాజెక్టు ప్యాకేజీ లోని 21 ఏ ప్యాకేజీ పూర్తి చేసి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 16 లక్షల మందికి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో రాజకీయ చైతన్యం ఎంతో ఉందని వరి పంటలో మొదటి ప్రాధాన్యత ఉందన్నారు. బీఆర్ఎస్ హయంలో 2023 లో ఖరీఫ్ సీజన్లో 4.20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు ఈ ఖరీఫ్ సీజన్ లో ఎంఎస్పి బోనస్ కలిపి రూ. 2000 కోట్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

ఎంపీ అర్వింద్ ఏం చేశాడు: పీసీసీ చీఫ్

1931లో ఏర్పడిన నిజామాబాద్ మున్సిపాలిటీ స్మార్ట్ సిటీగా ఎంపిక చేయకుండా 1952లో మున్సిపల్ గా ఏర్పడిన కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేసిందని పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మరి ఈ సమయంలో ఎంపీ అర్వింద్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. దీంతోనే ఎంపీ పనితీరు ఏమిటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి కార్పొరేషన్, మున్సిపాలిటీలను కైవసం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అలాగే నిజామాబాద్ కార్పొరేషన్‌కు అత్యధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు.

హైదరాబాదు అభివృద్ధికి రూ. 20 వేల కోట్లు

మొదటిపేజీ తరువాయి

నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జీహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, హెచ్ఎండీఏ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, ₹7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఐఐటి, ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు. దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు.

ఆర్థిక రీజియన్‌గా కోర్ ఏరియా...

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, క్యూర్-ఫ్యూర్, రేర్ వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు.

ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- గద్దర్ ఫిలిం అవార్డుల స్క్రీనింగ్ ప్రారంభం

వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని, ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది రోజు గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సినిమా పరిశ్రమకు అవసరమైన ఆర్థిక, సామాజిక, శాంతిభద్రతలపరంగా ఇంకా ఎటువంటి అవసరం అయినా అర్ధరాత్రి తమ ప్రజా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని మీకోసం సీఎం రేవంత్ రెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- మంత్రి దామోదర రాజనర్సింహ
- మీకేం.. మంచి ఎమ్మెల్యే ఉన్నాడు.. వీర్లపల్లి పనితీరుపై మంత్రి ప్రశంస

ప్రతిపక్షం, షాద్‌నగర్, ఫిబ్రవరి 6: అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులను చేశాం.. అదే మున్సిపాలిటీకి విజయం అందిస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు అందె మోహన్‌తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు.. మున్సిపాలిటీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీలలో ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.



వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నాం

'పేదలకు ప్రభుత్వ వైద్యం అందించేందుకు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం.. భవిష్యత్తులో అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం.. భవిష్యత్తులో ఏ బాధితుడు కూడా వైద్యం అందుబాటులో లేక మరణించడం జరగదు..' అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధితులు వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా కళ్ల పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.



రాష్ట్రం

'రియల్' రంగానికి ప్రభుత్వం వెన్నుదన్ను

- 'రియల్' రంగానికి ప్రభుత్వం వెన్నుదన్ను
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్
- క్రెడాయ్ ప్రాపర్టీ షో- ప్రారంభోత్సవం



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి 6 : రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు నందించడంతో పాటు నిర్మాణ రంగదారులకు అనువైన పద్ధతిలో చేయూత నందిస్తుందని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్లోని హైటెక్స్ లో క్రెడాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో2026 ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగాన్ని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణిస్తుందన్నారు. అందుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను సరళీకృతం చేయడంతో పాటు నీటిపారుదల శాఖా అనుమతుల్లో జాప్యాన్ని సత్వరమే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోనీ రాష్ట్ర ప్రభుత్వం క్రెడాయ్ కు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన ప్రకటించారు. అదే సమయంలో నిర్మాణారంగ అభివృద్ధికి అవసరమైన సలహాలు,సూచనలు చేసేందుకు నిర్మాణరంగానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా రూపాంతరం చెందేందుకు అవసరమైన మార్పులు చేర్పులకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయితో పోటీ పడేలా మౌలిక వసతుల కల్పననే ప్రభుత్వం ముందున్న లక్ష్యమని ఆయన చెప్పారు. అదే సమయంలో నిజాం కాలం నుండి వారసత్వ సంపదగా కొనసాగుతున్న సాంస్కృతిక సంప్రదాయ వ్యవస్థను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్ తోనే పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

- కార్పోరేషన్లు, మున్సిపాలిటీల రూపురేఖల్ని మార్చి చూపిస్తాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి



ప్రతిపక్షం ప్రతినిధులు, రంగారెడ్డి, వికారాబాద్: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని తాండూర్, వికారాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల రూపు రేఖలను మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు. పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా అడుగు ముందుకేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేర్చుతామని అన్నారు. రైతులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల సంక్షేమం, సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే 70 వేలకు పైగా ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామన్నారు. నేటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువతను తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతుంటే, కొందరు ఓర్వలేక తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అంతకు ముందు పరిగిలో శనివారం నిర్వహించనున్న 'ప్రజా పాలన - ప్రగతి బాట' బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, ధారాసింగ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



దిగివస్తున్న బంగారం, వెండి

- ఒక్కరోజులోనే రూ.30వేలు తగ్గిన వెండి
- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,59,680
- కిలో వెండి ధర రూ.2,69,000

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి 6: గత కొన్ని రోజులుగా పెరుగుతున్న బంగారం, వెండి ధరలు తగ్గాయి. దేశీయ మార్కెట్‌లో ధరలు శుక్రవారం కాస్త దిగొచ్చాయి. ముఖ్యంగా వెండి బుధవారంతో పోలిస్తే దాదాపు రూ.30 వేల మేర తగ్గింది. కిలో వెండి ధర రూ.2,69,000గా ఉంది. ఇక 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.6,600 తగ్గి రూ.1,59,680కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాములు ధర రూ.1,41,550గా ఉంది.హైదరాబాద్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.1,59,680గా ఉంది. కిలో వెండి ధర రూ.2,69,00గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూఅంతర్జాతీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. ఔన్సు బంగారం ధర 4919 దాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 79 దాలర్లుగా కొనసాగుతోంది. మల్టీ కమొడిటీ ఎక్స్చేంజీలో డెలివరీ కాంట్రాక్టుకు వెండి దాదాపు 7 శాతం పడిపోయింది. కిలో ధర రూ.2.49 లక్షల వద్ద ఉంది. ఏప్రిల్ డెలివరీలకు పసిడి ధర స్వల్పంగా పెరిగి 10 గ్రాముల ధర రూ.1.53 లక్షలకు చేరింది.

పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి6: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ హాట్ టాపిక్‌గా మారింది. ఓవైపు అధికారపక్షం.. మరోవైపు ప్రతిపక్షాలు.. పోటాపోటీగా సిద్ధమవుతున్న వేళ.. జనసేన సైతం పుర పోరులోకి ఎంట్రీ ఇవ్వడం ఆసక్తిరేపింది. ప్రచారానికి పవన్ వస్తున్నారనే ముచ్చట.. మరింత హీటు పుట్టించింది. అయితే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు రద్దయ్యాయి. కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేసుకున్నట్లు స్వయంగా పవన్ కల్యాణ్ వెల్లడించారు. దీంతో జనసేన బీజేపీ అభ్యర్థులకు నిరాశ ఎదురైంది. శనివారం, ఆదివారం ఆయన ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్‌ను సైతం ఖరారు అయ్యింది. మున్సిపల్ ఎన్నికల్లో పలు చోట్ల బరిలో దిగిన తమ పార్టీ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ రెండ్రోజుల పాటు తెలంగాణలో పర్యటించాలని భావించారు. ఈ మేరకు తమ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై చర్చించారు. అంతేకాదు, తన మిత్ర పక్షం బీజేపీ అభ్యర్థులకు మద్దతుగానూ పవన్ ప్రచారం చేయాలనుకున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పవన్‌ను కలిసి ఆహ్వానం అందజేసిన విషయం తెలిసిందే!. ఇదిలావుంటే, తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీజేపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఇప్పుడు అదే పట్టణ ఓటర్లలో పవన్ కల్యాణ్‌కు ఉన్న ఇమేజ్, ముఖ్యంగా యువతలో ఉన్న క్రేజ్ కారణంగా ఓట్లను చీలకుండా బీజేపీ పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపాలని భావించింది. ఇప్పటికే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారు పవన్‌ను కోరారు. దీంతో పవన్ కల్యాణ్ బీజేపీకి పూర్తి మద్దతు ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం చేసేందుకు అంగీకరించారు. అయితే అనూహ్యంగా పవన్ కల్యాణ్ ప్రచారం రద్దు కావడం ఆసక్తిగా మారింది.

బీసీలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్

- ఏ ముఖం పెట్టుకొని బీసీల ఓట్లు అడుగుతారు?
- బీసీలకు వ్యతిరేకంగానే ప్రధాన రాజకీయ పార్టీలు
- బీసీ ఇంటలెక్చువల్ రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవులు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి 6: బీసీలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఉందని, ఏ ముఖం పెట్టుకొని బీసీల ఓట్లు అడుగుతారు? అని బీసీ ఇంటలెక్చువల్ రాష్ట్రా అధ్యక్షుడు చిరంజీవులు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న నిరంతర అన్యాయాలపై బీసీ సంఘాలు, బీసీ మేధావులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని, రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు అనుకూలంగా కాకుండా, స్పష్టంగా బీసీ వ్యతిరేక విధానాలతోనే వ్యవహరిస్తున్నాయని చిరంజీవులు అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వైఖరి పూర్తిగా బీసీ వ్యతిరేకమని మరోసారి రుజువైందని, మున్సిపల్ ఎన్నికల సందర్భంలో బీసీలకు వ్యతిరేకంగా జారీ చేసిన ప్రభుత్వ జీవోపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న వ్యక్తికే కౌన్సిలర్‌గా బీఫామ్ ఇవ్వడం జరిగిందని, ఇది బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అసలైన ఓబీసీ/బీసీ దృక్పథాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నకాలంలో బీసీలకు ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించబడ్డాయని అన్నారు. బడ్జెట్ లో బీసీలకు నిధులు కేటాయించినట్లు చూపించి, వాటిని పూర్తిగా విడుదల చేయకుండా తీవ్రమైన అన్యాయం చేశారని, బీసీ రిజర్వేషన్ల కోసం ఒక్కరోజు కూడా నిజాయితీతో ఉద్యమం చేయని పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందని అన్నారు. కులగణన అంశంలో భాగస్వామ్యమై ఉన్నప్పటికీ, దాని ఫలితాలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చూపిందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టులన్నింటినీ అగ్రవర్ణాలతో నింపి, బీసీలను పక్కన పెట్టిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42%శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించే బిల్లు ప్రవేశ పెట్టాలని 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని బీజేపీని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అడగకుండానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇస్తున్న కేంద్ర పాలకులు, బీసీల కు మాత్రం మోకాలు అడ్డం పెట్టటం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయస్థాయిలోనూ బీసీలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాల్సిందే అని డిమాండ్ చేసారు. యూనివర్సిటీల్లో ఈక్విటీ రూల్స్‌ను తక్షణమే అమలు చేయాలని, బీసీలకు సంబంధించిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. లేకపోతే రాబోయే కాలంలో బీసీలు ఉద్యమాలకు సిద్ధమవుతారని అన్నారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడ్ ప్రసంగిస్తూ, మూడు ప్రధాన పార్టీల బీసీ వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో బీసీల చేతిలో చావు దెబ్బ తినక తప్పదని హెచ్చరించారు. అలాగే బీసీ ఇంటెలెక్ట్యువల్ ఫోరం తరపున శ్రీకాంత్, లింగేశ్ యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జాక్ లీడర్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఈక్విటీ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న దుర్గయ్య గౌడ్, ఎలికంటి విజయ్ కుమార్, అంబాల నారాయణ గౌడ్, బైరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





కానిస్టేబుళ్ల కుటుంబాలకు సాయం

- రూ. కోటి చెక్కులు అందజేసిన సీఎం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, ఫిబ్రవరి 6: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పయిన ఇద్దరు పోలీస్‌కానిస్టేబుళ్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రుపాయల చెక్కులను అందజేశారు. ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున 1 కోటి రూపాయల చెక్కును సీఎం రేవంత్ రెడ్డి వారి తల్లి, ఇతర కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గతేడాది విధి నిర్వహణలో దుండగుల చేతిలో కత్తిపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయంగా కోటి రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రమోద భార్య ప్రణీతకు అందించారు. 'ప్రజా పాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ వారి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందించారు.

బతుకు చిత్రం.. ఆటోలోనే జీవితం

- జీవన పోరాటంలో తల్లిదండ్రుల త్యాగం



"ఈ రోజు గడిచితే చాలు.." ఇది వార్త కాదు.. ఇది మన ఊర్లోనే, మన కళ్లముందే నడుస్తున్న జీవన పోరాటం. ఈ ఫోటో ఒక ప్రశ్న వేస్తోంది.. మన హృదయాలు ఎప్పుడు స్పందిస్తాయి?

ప్రతిపక్షం, షాద్‌నగర్, ఫిబ్రవరి 6: ఈ ఫోటో ఒక ప్రశ్న వేస్తోంది.. మన హృదయాలు ఎప్పుడు స్పందిస్తాయి? పట్టణం నిద్రలేచేలోపే ఒక ఆటో వీధివీధి తిరుగుతూ ముందుకు సాగుతుంది. అదే ఆ కుటుంబానికి ఇల్లు. అదే ఉపాధి. ఆ ఆటోలో డ్రైవర్ సీట్లో కూర్చున్న తండ్రి.. కళ్లలో నిద్ర లేదు, చేతుల్లో మాత్రమే స్టీరింగ్ ఉంది. గుండెల్లో మాత్రం ఏడుపు. ఇటీవలే భార్యకు డెలివరీ అయ్యింది. పండంటి మగబిడ్డ పుట్టాడు. ఆనందంతో తలెత్తాల్సిన వేళ.. ఆకలి తలెత్తి నిలబడనీయలేదు. రెక్కాడితే గానీ డొక్కాడని జీవితం వాళ్లది. ఇంటి అద్దె లేదు. చేతిలో డబ్బు లేదు. పిల్లాడిని చూసుకునే సౌకర్యం లేదు. అందుకే ఆ నిరుపేద దంపతులు ఒకే నిర్ణయం తీసుకున్నారు. పిల్లడిని ఆటోలోనే ఉయ్యాల కట్టారు. తండ్రి ఆటో నడుపుతుంటే, తల్లి ఇంకా పూర్తిగా కోలుకోకముందే ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తోంది. ఆ దృశ్యం చూస్తే రాతి గుండె కూడా కరిగిపోతుంది. పిల్లాడి కళ్లలో తెలియని భవిష్యత్తు.. తల్లిదండ్రుల కళ్లలో మాత్రం ఒకటే ప్రార్థన..



శోభన్‌ను గెలిపించండి

- వార్డు అభివృద్ధి బాధ్యత నాది
- మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ
- 20వ వార్డులో ఎన్నికల ప్రచారం

ప్రతిపక్షం,హుస్నాబాద్, ఫిబ్రవరి 6 : హుస్నాబాద్ మున్సిపాలిటీ 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపగోని శోభన్ బాబు ను గెలిపించాలని, వార్డు అభివృద్ధి బాధ్యత తనదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గోపగోని శోభన్ బాబుకు మద్దతుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రచారం చేశారు. వార్డులోని మహిళలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన మంత్రి, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలపై అవగాహన ఉన్న శోభన్ బాబును చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శోభన్ బాబును గెలిపించి కౌన్సిల్‌కు పంపాలని, అలా చేస్తే 20వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని, ఈ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో స్థానికుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



అలియాబాద్‌లో జాగృతి నేత భవానీ ప్రచారం

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 6: అలియాబాద్ మున్సిపాలిటీలోని 16వ వార్డు నుంచి గండికోట కుమార్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జాగృతి తరఫున పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి భవానీ వేముల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ విధానాలు ప్రజలకు వివరించారు. విజయం దిశగా ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ ప్రచార కార్యక్రమంలో జాగృతి నాయకులు వారికుప్పల సుధాకర్, ఎత్తరి మారయ్య, ఎత్తరి గణేష్, పడాల మనోజ, గీతా గౌడ్, సంధ్య రెడ్డి, స్వప్న రెడ్డి, ఉర్మిల తదితరులు పాల్గొన్నారు.



రూ.లక్ష కోట్లతో కట్టిన 'కాళేశ్వరం' మూడేళ్లలో కూలిపోయింది. గోదావరి జలాల పేరుతో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణని దోచుకుంది. బీజేపీకి అధికారం ఇస్తే కేసీఆర్‌ను జైల్లో వేస్తామన్న కిషన్ రెడ్డి ఇప్పుడేం చేస్తున్నారు. జైల్లో కేసీఆర్ చిప్పకూడు తినకుండా అడ్డుకుంటోంది ఎవరు? .
- సీఎం రేవంత్ రెడ్డి

విద్యా వ్యవస్థలో రాజకీయ జోక్యం!?

దేశ ఉన్నత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తామంటూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 15, 2025 నాడు లోక్ సభలో ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్" బిల్లుపైన దేశ వ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతుంది. ఈ బిల్లు ఉన్నత విద్యా రంగంలో నాణ్యతను పెంచుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం విద్యా వ్యవస్థను సంపూర్ణంగా తన గుప్పిట్లోకి తీసుకోవడానికే అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ బిల్ ద్వారా ప్రస్తుతం మన దేశంలో ఉన్నత విద్యను పర్యవేక్షించడానికి యూజీసి, సాంకేతిక విద్యా కోసం ఏఐసీటీఈ, ఉపాధ్యాయ శిక్షణ కోసం ఎన్ సీటీఈ, వంటి వేర్వేరు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు ఉన్నాయి. ఇప్పుడు వీటిని రద్దు చేసి, వాటి స్థానంలో ఓకే ఒక 'శిక్ష అధిష్టాన్' ను ఏర్పాటు చేసి దీని ఆధ్వర్యంలో వైద్య, వెటర్నరీ, పార్మసి, న్యాయ విద్యలను మినహాయించి ఉన్నత విద్యా సంస్థల రెగ్యులేషన్ కోసం వికసిత్ భారత్ శిక్ష వినిమయన్ పరిషత్, ప్రమాణాల నిర్ధారణ కోసం మానక్ పరిషత్, అక్రీడేషన్ కోసం గుణవత్త పరిషత్ లను ఏర్పాటు చెయ్యబోతున్నారు. ఇది చూడటానికి బాగున్నా బిల్లును లోతుగా పరిశీలిస్తే దీని వెనుక కేంద్రీకృత నియంత్రణ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ కొత్త వ్యవస్థలో నియంత్రణ,గుర్తింపు, విద్యా ప్రమాణాల నిర్ణయం వంటి కీలక అధికారాలన్ని కేంద్రం చేతిలోనే ఉంటాయి. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని విశ్వవిద్యాలయాలు కూడ కేంద్రం కనుసన్నల్లోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ బిల్లులో అత్యంత వివాదాస్పదమైన అంశం నిధుల పంపిణి అధికారం. ఇప్పటి వరకు యూజీసీకి ఉన్న నిధుల పంపిణి అధికారాన్ని తొలిగించి, నేరుగా కేంద్ర విద్యా శాఖ పరిధి లోకి తీసుకురావడం. బిల్లులో పేర్కొన్న "ప్రమాణాల పెంపు " అనే సాకుతో ప్రభుత్వం నిధులు తగ్గించి విద్యా సంస్థలను సొంతంగా నిధులు సమాకుర్చుకోవాలని ఒత్తిడి చేసే అవకాశం ఉంది. నిధుల కొరత వలన యూనివర్సిటీలు పీజులు పెంచాల్సివస్తుంది. ఇది సామాన్య, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుంది.విద్యా సంస్థలకు నిధుల పంపిణి అధికారాన్ని రాజకీయ నాయకుల చేతుల్లో పెట్టడం వలన విద్యా సంస్థలను రాజకీయ ప్రచార వేదికలుగా మరే ప్రమాదం కూడ ఉంది. వికసిత్ భారత్ పేరుతో భారతీయ విజ్ఞాన వ్యవస్థను ప్రోత్సాహిస్తామనే సాకుతో, పాఠ్యంశాలలో మార్పులు చెయ్యడంపైన విమర్శలు వస్తున్నాయి. సైన్స్, చరిత్ర, మరియు సామాజిక శాస్త్రాలలో శాస్త్రీయ దృక్పథం కంటే పాలక వర్గాల రాజకీయ భావజాలన్ని బలపరిచే సిద్ధాంతపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చే ప్రమాదం ఉంది. ఇదే కనుక జరిగితే బహుళత్వం, భిన్నత్వం కలిగిన మన దేశంలో విద్యా వ్యవస్థను ఒకే మూసలో పోయడం ద్వారా విద్యార్థులలో ఉండాల్సిన విమర్శనాత్మక ఆలోచన శక్తి మందగించే ప్రమాదం ఉంది. విద్యా వ్యవస్థలు రాజకీయ జోక్యానికి గురైతే విద్యా ప్రమాణాలు ప్రమాణాలు పడిపోతాయి. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన అక్స్ ఫర్డ్ లేదా హార్వర్డ్ వంటి విద్యా సంస్థలు ప్రభుత్వం పైన ఆధారపడకుండా స్వతంత్రగా పని చేస్తాయి. అందుకే వాటికి ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా గుర్తింపు వచ్చింది.కానీ మన దేశంలో ఈ బిల్లుతో రివర్స్ గేర్ లో ప్రయాణం మొదలైంది అని చెప్పవచ్చు.''వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్'' బిల్లు ఉన్నత విద్యలో సంస్కరణల కంటే.. సంకెళ్లు వేసే విధంగా ఉంది. ''వికసిత్ భారత్'' సాదించాలంటే యువతకు విమర్శనాత్మక ఆలోచన విధానం, శాస్త్రీయ దృక్పథం కావాలి. కానీ కేంద్రీకృత నియంత్రణ ద్వారా విద్యార్థులను కేవలం ''ఆజ్ఞలను పాటించే యంత్రాలుగా'' మార్చడం దేశ భవిష్యత్తుకు చాలా ప్రమాదం. ప్రస్తుతం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రతిపక్షాల వ్యతిరేకత కారణంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపారు.రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఈ బిల్లు అనుగుణంగా ఉండేలా,ఉన్నత విద్యలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణను అరికట్టేలా కేంద్రానికి జేపీసీ తగిన సూచనలు చెయ్యాలి. లేకుంటే బిల్లు యధావిధిగా అమలైతే గనుక అమలైతే విశ్వ విద్యాలయాలకు గుర్తింపు ఇవ్వడం, కోర్సులకు అనుమతిలివ్వడం, ప్రమాణాలు నిర్ణయించడం,నిధుల కేటాయింపులు వంటి అధికారాలాన్ని ఒకే సంస్థ చేతులోకి వెళ్లే ప్రమాదం ఉంది.ప్రభుత్వం తన ఆధిపత్య ధోరణినీ వీడి విద్యా వేత్తల సూచనలను పరిగణలోకి తీసుకున్నప్పుడే నిజమైన ''వికసిత్ భారత్ ''సాధ్యమవుతుంది.లేని పక్షంలో ఇది కేవలం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే నిర్ణయంగా మిగిలిపోతుంది. ఉన్నత విద్యలో మార్పులు తీసుకరావడం కంటే ఉన్నత విద్యా సంస్థలపైన తమ ఆధిపత్యం సాధించి విద్యా ద్వారా ప్రభుత్వం తమ రాజకీయ లక్ష్యాలను సాధించడామే ఈ 'వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్' బిల్లు అసలు లక్ష్యం అని స్పష్టంగా అర్థం అవుతుంది.

ప్రతిపక్షం
హైదరాబాద్
శనివారం
07.02.2026

బాలికా సాధికారత, అభ్యున్నతి దిశగా తెలంగాణ కస్తూర్బా గాంధీ విద్యాలయాలు

"కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ)నేడు దేశంలో నిరక్ష్యరాస్యత కలిగిన బాలికలను ఉత్తమ విద్యార్థినులుగా తీర్చిదిద్దే కేంద్రాలుగా మారాయి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్.సి,ఎస్.టి,ఒ.బి.సి మరియు మైనారిటీ వర్గాలకు చెందిన బాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేస్తున్నాయి. ప్రస్తుతం ఈ పథకాన్ని ప్రాథమికోన్నత స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు విస్తరించారు.విద్యాశాఖ రాణీ లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ్ పేరుతో బాలికల ఆత్మరక్షణ కొరకు కరాటే శిక్షణతో పాటు కుట్లు,అల్లికలు వంటి వృత్తివిద్య కోర్సులు నేర్పడం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తాజా డేటా ప్రకారం దేశం వ్యాప్తంగా 5316 విద్యాలయాలలో 7.58 లక్షలకు పైగా బాలికలకు ప్రయోజనం చేకూర్చుతున్నది. నేడు మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యదికంగా 721 కెజిబివిలు కలిగి వీటిలో 1,41,771మంది బాలికలకు విద్యా సదుపాయాలను కల్పిస్తున్నది".



డా.షేక్ జాన్ పాషా
7386847203

మహిళల హక్కులు మరియు స్త్రీ విద్య కోసం ఉత్సాహంగా పోరాడిన కస్తూర్బా గాంధీ పేరు మీద 13 జూలై 2004 లో భారత ప్రభుత్వం ఈ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా మైనారిటీ వర్గాలు మరియు సమాజంలోని ఇతర బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని, బాలికల విద్యా స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రారంభ దశలో ఈ పథకం తక్కువ బాలికల అక్షరాస్యత రేటు ఉన్న జిల్లాల్లో ప్రారంభించబడింది. అప్పటి నుండి, ఇది మరింతగా విస్తరించబడి ప్రస్తుతం సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన తరగతుల యొక్క మరింత వైవిధ్యమైన జనాభాను కవర్ చేస్తుంది. దేశంలోని విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో(ఇబిబిలు) కేజీబీవీలు అమలు చేయబడుతోంది. ఈ పథకంతో ఎస్.సి,ఎస్.టి,ఒ.బి.సి మరియు మైనారిటీ వర్గాలకు చెందిన బాలికలకు 75% సీట్ల రిజర్వేషన్ను అందిస్తుంది.మిగిలిన 25% సీట్లకు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నఇతర కుటుంబాల బాలికలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది . భారతదేశం అంతటా వివిధ రాష్ట్రాలలో 3,500 కంటే ఎక్కువ విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు కెజిబివిల కార్యక్రమం కింద కవర్ చేయబడ్డాయి.2004లో ఇది ప్రారంభమైనప్పటి నుండి అడ్మిషన్ల పరంగా చాలా ముందుకు సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో,అణగారిన వర్గాల్లో లింగ అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. సౌకర్యాల విషయంలో కేజీబీవీలు ఉచిత విద్య, బోర్డింగ్, వసతి, యూనిఫాంలు మరియు అధ్యయన సామగ్రితో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలు ఇంటర్మీడియట్ స్థాయి వరకు అందిస్తుంది.నాణ్యమైన ఆహారం, స్థానిక వైద్యులతో ప్రతి నెలా ఆరోగ్య చెకప్, గ్రూప్ ఇన్సురెన్స్ కవరేజీ(రూ.58/సం.నికి), ప్రత్యేక నైపుణ్యాలలో శిక్షణ అనగా వర్మికంపోస్ట్ తయారీలో శిక్షణ, స్పైరల్ బైండింగ్ మరియు లామినేషన్, అంతర్జాలం ద్వారా బస్సు, రైలు టికెట్స్ బుక్కింగ్, స్కౌట్స్& గైడ్స్, ప్రథమ చికిత్స,లింగ సమానత్వం, జీవన నైపుణ్యాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు మరియు కరాటే వంటి శిక్షణలు ఇవ్వడం. ఇప్పటివరకు విద్యార్థినులకు ఉచితంగా యూనిఫారాలిస్తుండగా, ఇటీవల షూ, బ్యాగ్, టై, బెల్ట్ వంటి వాటిని కూడా సమకూర్చనున్నారు . అర్హత ప్రమాణాల విషయంలో 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలిక విద్యార్థులు, .తక్కువ మహిళా అక్షరాస్యత ఉన్న ప్రాంతాల్లో నివసించే బాలికలు,క్లిష్ట పరిస్థితుల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేయలేని బాలికలను అసాధారణ సందర్భాలలో చేర్చుకుంటారు.

తెలంగాణ రాష్ట్రంలో : రాష్ట్ర ఆవిర్భావ సమయంలో(2014) కేవలం 391 కేజీబీవీలుండేవి. 201718లో 84, గతేడాది కొత్తగా 20 కేజీబీవీలు మంజూరుతో వాటి సంఖ్య 495కి



చేరింది. 202526కు మరో 20 కొత్త కేజీబీవీలను నెలకొల్పేందుకు ప్రతిపాదనలు పంపించారు. ఇందుకు ఆమోదం లభిస్తే కేజీబీవీల సంఖ్య 515కు చేరుతుంది. కేజీబీవీలను గతంలో పదోతరగతి వరకు మాత్రమే నిర్వహించగా, ఏటా కొన్నింటిని ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేస్తున్నారు. మొదట 2018 సం.లో పలు కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టారు. నేడు 403 పాఠశాలల్లో ఇంటర్ విద్య కొనసాగుతున్నది. ఇంటర్మీడియట్ లో జనరల్ కోర్సులుగా ఎంపీసీ, బైపిసి, సిఇసి ఒకేషనల్ కోర్సులుగా ఎంపీహెచ్డబ్ల్యూ(ఫిమేల్),ఏసిపి,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ,ఫార్మా టెక్నాలజీ ,అకౌంటింగ్ అండ్ టాక్సేషన్, కమర్షియల్ గార్నమెంట్ టెక్నాలజీ.

52% బీసీలే చదవడం గమనార్హం:
కేజీబీవీలు బీద, బిక్కి బాలికలకు ఆశ్రయాన్ని ఇస్తున్నాయి. జాతీయంగా వివరాలను పరిశీలిస్తే.. 53% ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందిన అమ్మాయిలే చదువుకుంటున్నారు. 27% ఎస్సీ బాలికలుండగా, ఎస్టీలు 17% ఉన్నారు. 35% ఓబీసీలు చదువుకుంటున్నారు.మన రాష్ట్రంలో మాత్రం అత్యధికంగా 52% బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు కేజీబీవీల్లో చదువుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీలు మొత్తం కలిపితే 44% వరకు ఉన్నారు. అంటే 96% ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులేనన్నమాట. ఇలాంటి విద్యాసంస్థలకు గతంలో అరకొర బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. 201718లోబడ్జెట్ రూ.349కోట్లు మాత్రమే ఉండగా గత ప్రభుత్వ హయాంలో 201819లో రూ.429 కోట్లకు, 201920లో రూ.643 కోట్లకు, 202021లో రూ. 524కోట్లకు పెంచారు. 202223లో 427.81 కోట్లకు, 202324 లో 438.44 కోట్లకు,202425 లో 437.64 కోట్లకు,202526 లో 439.09 కోట్లకు మాత్రమే బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. గత 3 సంవత్సరాలుగా సాధిస్తున్న ఫలితాలను పరిశీలిస్తే.. 202223లో పదవ తరగతి ఉత్తీర్ణత 98.25%,ఇంటర్ ఉత్తీర్ణత 77%, 202324 లో పదవ తరగతి ఉత్తీర్ణత100%,ఇంటర్ ఉత్తీర్ణత 77.42%, 202425 లో పదవ తరగతి ఉత్తీర్ణత94.42%,ఇంటర్ ఉత్తీర్ణత 79.10%.ఈ పథకం స్త్రీ విద్యలో సామాజిక,ఆర్థిక అభివృద్ధికి సమాన అవకాశాలు,డ్రాప్ అవుట్స్ తగ్గుదలతో సమాజంలో మార్పును తీసుకువచ్చింది. డైట్ చార్జీలు(నెలకు ఒక విద్యార్థినికి): 6,7 తరగతులకు 1330/ రూ.లు,8,9,10 తరగతులకు 1540/ రూ.లు మరియు ఇంటర్మీడియట్ కు 2100/ రూ.లు.కాస్మోటిక్ చార్జీలు (నెలకు ఒక విద్యార్థినికి)6, 7 తరగతులకు...రూ.175/ 812 తరగతులకు... రూ.275/లు.

ఇంకా సాధించాల్సినవి :- గత రెండు దశాబ్దాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్నకాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేసి వారికి ఉద్యోగ భద్రతా కల్పించడం అత్యవసరం.ఇటీవల నల్లగొండ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉద్యోగిని విషయంలో ఉద్యోగ భద్రతా అంశం చాలా చర్చనీయాంశమైంది. కేజీబీవీలలో పనిచేస్తున్నకాంట్రాక్ట్ టీచర్లకు ఆయా పోస్టుల యొక్క మినిమం బేసిక్ పే మరియు సర్వీసు ఇంక్రిమెంట్ విధానం అమలు,ఉద్యోగ భద్రతా కల్పించడం, తగిన శిక్షణలు ఇప్పించడం,విద్యార్థుల నిలుపుదల రేటులో సమస్యలను అధిగమించడం మరియు పథకం నుండి వచ్చే ప్రయోజనాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించడం వంటి సమస్యల పరిష్కార సాధనకై పని చేయాల్సి ఉంది..

(వ్యాస రచయిత రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డ్ గ్రహీత ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెం. సూర్యాపేట జిల్లా)

త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్



సుధాకర్.ఏ.వి
9000674747

ప్రతి విజయవంతమైన పురుషుడి వెనుక,ఒక స్త్రీ ఉంటుంది.అంబేద్కర్ జీవితంలోనూ ఆయన భార్య రమాబాయి ఆయనను బాగా ప్రభావితం చేసింది. విదేశాలలో ఉన్నత విద్యను పొందే సమయంలో అంబేద్కర్ కు ఆమె చాలా సహాయపడింది. బాబాసాహెబ్ చదువు కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, రమాబాయి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది. కానీ ఆయన తన లక్ష్యాల నుండి దృష్టి మరల్చకుండా చూసుకుంది. ఆమె పోరాటం సామాన్య మైనది కాదు.అసామాన్యమైన త్యాగ ఫలం, 'త్యాగం' అనే మాట కూడా ఆ కరుణామయురాలికి జోడించగానే దాని విలువ పెరుగుతుందనడంలో సందేహం లేదు.డా. అంబేద్కర్ ఈ దేశానికి, స్త్రీలకు,అట్టడుగు వర్గాలకు, బిసి లకు చేసిన త్యాగం ఎన్నటికీ మలేవలేనిదే, కానీ చరిత్ర గుర్తించని, మరుగున పడిన మహనీయ చరిత తల్లి రమాబాయిది.డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రాజ్యాంగ భారతరత్న మాతా రమాబాయి.ఆమె 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని "ధబోల్" గ్రామంలో జన్మించారు.ఆమె తండ్రి భికు ధోత్రే ,తల్లి రుక్మిణి చిన్న వయసులోనే మరణించారు.మాతా రమాబాయికి అంబేద్కర్ తో బాల్యంలోనే వివాహం జరిగింది. వివాహం నాటికి అంబేద్కర్ వయస్సు 15 సంవత్సరాలు ఆమె వయస్సు 9 సంవత్సరాలు. ఎన్నికష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించింది. అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగినా తన ఉన్నతిలో భాగం కాలేకపోయినది. చివరివరకూ కష్టాల కడలిలో సాధారణ జీవితాన్నే గడిపింది. భర్త ఉన్నత విద్యకు ఎంతో ఆసరాగా నిలిచింది, అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్నప్పుడు ఆయనకు అండగా నిలిచిన ఆదర్శ మహిళ త్యాగానికి ప్రతిరూపం.. అమ్మతనానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి అంబేద్కర్.ఆమె ఓర్పు, విధేయత,వినమ్రతతో ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను తీర్చిదిద్ది ఈ దేశానికే దీపమయ్యారు.కళ్లముందు కడుపున పుట్టినోళ్లు కూలిపోతున్నా చెక్కుచెదరని ఆమె ధైర్యం మహిళాలోకానికి స్ఫూర్తిదాయకం. ఒంటరి పోరాటం భర్త ఉన్నత చదువుల కోసం దూరంగా ఉన్నా ఆమె చేసిన ఒంటరి పోరాటం ప్రతి మహిళకు ఒక చక్కని పాఠం, అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లినప్పుడు రమాబాయి ఇంటిని నడిపేది.ఆర్థికంగా చితికి పోయిన స్థితిలో ఉండి కూడా తన భర్తకు డబ్బులు పంపడానికి పేడ ఎత్తి పిడకలు అమ్మిన ధైర్యశాలి.

మనకోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అయితే ఆ మహనీయుడి కష్టాల్లో సమానంగా పాలుపంచుకొని ఆయన నేడు రాజ్యాంగ రూపశిల్పి గా మనముందు నిలబడినాడంటే ఆమె త్యాగమే అని చెప్పక



తప్పదు మన బిడ్డల భవిష్యత్తు కోసం తను నవ మాసాలు మోసి కన్న బిడ్డలను త్యాగం చేసిన గొప్ప మాతృ మూర్తి. మే 27 1935న రమాబాయి తన 37వ ఏట ముంబైలోని దాదర్ లో దీర్ఘకాలిక అనారోగ్యంతో మరణించింది. ఆమె త్యాగానికి మన మందరం రుణపడి ఉన్నాం.భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితంలో రమాబాయి పాత్ర చాలా ప్రభావ వంతమైనదని, అతని నిజమైన సామర్థ్యాన్ని గ్రహించడంలో సహాయపడిందని అన్నారు. తన 'థాట్స్ ఆన్ పాకిస్థాన్' అనే పుస్తకంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రమాబాయి తనకు ఎలా అండగా నిలిచారో రాశారు. రమాబాయి జీవితం స్ఫూర్తిదాయకం నేటి ఆధునిక యుగంలో అనేక సదుపాయాలు ఉండి సంతృప్తిగా జీవించలేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కుటుంబం పట్ల స్వార్థం పెరిగిపోతున్నది.మరోవైపు కలహాలతో కాపురాలు విచ్ఛిన్నమవుతున్నాయి. ఈ క్రమంలో ఆదర్శ దంపతులైన రమాబాయి అంబేద్కర్ జీవితం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. సామాజిక మార్పు కుటుంబం నుంచే మొదలవుతుంది. ప్రతి కుటుంబం కూడా వ్యక్తిగత జీవితంతో పాటు మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి. అప్పుడే ఆదర్శ దంపతులకు త్యాగానికి మనం ఇచ్చే ఘన నివాళి. మహిళా లోకం రమాబాయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. ప్రతి పురుషుడు కూడా మహిళా సేవలను అర్థం చేసుకొని తగిన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలి.అంబేద్కర్ కొడుకు చనిపోయినప్పుడు ఆయన చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆపరిస్థితిని చూస్తూ తన కొంగును చింపికొడుకు శవం మీద కప్పిన తమ కుటుంబ పరిస్థితిని ఎదుటివారికి చూపించ కుండా జాగ్రత్త పడిన గొప్ప మాతృమూర్తి. ఈ రోజున రాజ్యాంగం హక్కులు అట్టడుగు,అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారంటే అది ఆమె జీవితకాల కష్టమే భారత ప్రభుత్వం మాతా రమాబాయి త్యాగశీలతను భారతీయ సమాజానికి పరిచయం చేయాలి. ఈ క్రమంలో 30 మే 2018న మహారాష్ట్రలోని పూణేలో రమాబాయి అంబేద్కర్ విగ్రహాన్ని అణగారిన భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీద ఆవిష్కరించి స్మరించుకోవడం జరిగింది. అంతేకాకుండా ఆమె జీవితాన్ని విద్యార్థులకు ఒక పాఠ్యాంశంగా బోధించాలి.రమాబాయి జయంతిని అధికారికంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉన్నది.

ఫిబ్రవరి 7 రమాబాయి అంబేద్కర్ జయంతి

(వ్యాసకర్త రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్)

సైబర్ భద్రతకు ఓ రక్షణ కవచం 'కాన్ క్లేవ్ షీల్డ్ 2026-2.0 సదస్సు'



పరాంకుశం రఘు నారాయణ
9949749987

నేటి ఆధునిక సమాజంలోని ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం బాగా విస్తరించింది. ఈ విజ్ఞానం ప్రగతిశీలంగా ఉంటే సహృదయంగా సర్వులమూ స్వాగతిద్దాం.ఈ విజ్ఞానాన్ని సర్వరంగాల సర్వతోముఖాభివృద్ధి విస్తృతి దిశగా వినియోగిద్దాం.అదే క్రమంలో ప్రతికూలంగా ఉంటే మాత్రం ఆ ప్రతిసవాళ్లను ఎదుర్కొనే దిశగా కొంగొత్త అడుగులు వేద్దాం! సాంకేతిక పరిజ్ఞానంలో ఇటీవల కాలంలో పాపులర్ గా వినపడే పదం కృత్రిమమేధ. ప్రధానంగా విద్య,వైద్య రంగాల్లో కృత్రిమమేధ ప్రధాన భూమికనే పోషిస్తున్నది. మానవ ప్రగతికి ఎంతో దోహదకారిగా ఉంటుందని సామాజిక విశ్లేషకులు సైతం తమ అభిప్రాయాన్ని సానుకూలంగా తెలియజేశారు. ప్రయోగాత్మకంగా కొన్ని దేశాలలో కృత్రిమమేధపై చర్చాగోష్ఠులు జరిగాయి. మానవ మేధస్సుకు సమాంతరంగా ఈ విజ్ఞానం ఉపయోగపడుతుందా? లేదా? అన్నది మరికొంత కాలం నిరీక్షిస్తే,వెలువడే ఫలితాలను విశ్లేషిస్తే తేటతెల్లమవుతుంది. సాంకేతిక వ్యవస్థలో వచ్చిన మార్పులే నేరస్తులకు ప్రధాన ఆయుధంగా మారి ఓ ప్రధాన ఆయుధ భాండాగారం మైనది. దీన్ని ఛేదించటానికి ప్రభుత్వం పక్షాన అదే కృత్రిమ మేధను వినియోగించి సైబర్ నేరాల సవాళ్లను శీఘ్రగతిన పరిష్కరించే దిశగా ది తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టిజిసియస్బి)ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ షీల్డ్ 2026 _2.0 సీజన్ ఆవిష్కరణ జరిగింది.

అతిరథుల మేధోమథన సదస్సు _షీల్డ్ 2026
సీయస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్, రాజస్థాన్ డీజీ సంజయ్ కుమార్ అగర్వాల్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఈగిల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, పంజాబ్ మధ్యప్రదేశ్ అదనపు డీజీపీలు నీరజ, సాయి మనోహర్, ఆర్బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాసుదేవన్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిబుతో పాటుగా 14 రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు, ఐటీ నిపుణులు,పరిశ్రమల ప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులు, సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్న ఈ సదస్సులో ఏఐ ఆధారిత బహుభాషా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్,సహాయక వ్యవస్థ 1930 సారథి,వేగవంతమైన ఏకీకృత సైబర్ నేరాల దర్యాప్తు కోసం రూపొందించిన ప్లాట్ఫామ్ సెంటినల్,పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలను ఆటోమేటెడ్ విధానంలో ప్రాసెస్ చేసేందుకు రూపొందించిన ఏఐ ఆధారిత వ్యవస్థ (సీ _సైట్) ను ఆవిష్కరించింది. రోబోటిక్ డాగ్,హ్యూమయిడ్ రోబో,ఫ్లైట్ సిమ్యులేటర్,డ్రోన్ టెక్నాలజీ,కౌంటర్ డ్రోన్ టెక్నాలజీ ,ఏఐ ఆధారిత భద్రతా పరిష్కారాలను సైతం తేజ్ లో ప్రదర్శించారు.రోబోడాగ్ విన్యాసాలు,రోబో కరచాలనం లాంటి సన్నివేశాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.

కృత్రిమమేధ ఆధారిత వాయిస్ ఏజెంట్ సైబర్ సారథి :
సైబర్ నేరాల బాధితులు తమ ఫిర్యాదును 1930 కి డయల్ చేయడంలో పడుతున్న జాప్యాన్ని అధిగమించే దిశగా వారికి మరికొంత ఉపశమనం కలిగించే రీతిలో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత వాయిస్ ఏజెంటును అందుబాటులోకి త్వరలో తేనున్నారు. బాధితుల మాటలకు అనుగుణంగా స్పందిస్తూనే, ప్రశ్నలు అడగడం ద్వారా వివరాలు స్వీకరించే పరిజ్ఞానం దీని సొంతం. కాల్ చేసిన సందర్భంగా బిజీగా ఉంటే సైబర్ సారథికి ఆ కాల్ కనెక్ట్ చేయబడుతుంది. ఫిర్యాదుదారుని సమాచారాన్ని కూడా సవివరంగా సేకరిస్తుంది. ఆపై ఆ సమాచారానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను, మెసేజ్ లను ఇతర ఆధారాల వివరాలను కూడా నమోదు చేస్తుంది.దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు 24% పెరిగినా మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రెండు శాతం తగ్గడం ఓ శుభపరిణామం.ఇటీవల నిర్వహించిన 'షీల్డ్ 2026 _2.0 కాన్ క్లేవ్' సైబర్ నేరాల నియంత్రణలో ఒక విప్లవాత్మక మార్పుకు స్వీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయోగం కనుక విజయవంతమయితే ఇక మన తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాల సంఖ్య బాగా తగ్గుతుంది ఒకవేళ జీరో స్థాయికి పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇదే నిజమైతే 'షీల్డింగ్ వుల్నేరబుల్ సెక్యూరిటీ డిజిటల్ ఫ్యూచర్' అనే కార్యక్రమం విజయవంతమైనట్లుగా భావిద్దాం.

(వ్యాస రచయిత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/
OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008





కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే.. ఒక్కో వార్డుకు రూ.8 కోట్లతో అభివృద్ధి

- సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జయా చైతన్య రెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 6: సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ఒక వైపు జగ్గారెడ్డి అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తుంటే మరో వైపు జగ్గారెడ్డి కూతురు యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జయా రెడ్డి ఇంటిటి ప్రచారం తో సంగారెడ్డి పట్టణాన్ని చుట్టేస్తున్నారు. ఇంకోవైపు డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. జయా చైతన్య రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణం లోని 1 ,2,3 వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటిటికి వెళ్లి అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణం లో 17 వ వార్డు తో పాటు సదాశివపేట పట్టణం లోని ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని సూచించారు.



గెలిపిస్తే.. ప్రజలకు అండగా ఉంటా

- 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి

ప్రతిపక్షం, మొయినాబాద్, ఫిబ్రవరి 6: తనను ఆదరించి ఆశీర్వదిస్తే వార్డు ప్రజల అభివృద్ధికి ఎనలేని చేస్తానని 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో తన మద్దతుదారులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను ఆపిల్ గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మంనాడు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని వెల్లడించారు. అదే మాదిరిగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని వివరించారు. డ్రైనేజీ తాగునీటి సరఫరా రోడ్లు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని అన్నారు. ఈనెల 11వ తేదీన నిర్వహించే పోలింగ్లో ఆపిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో మద్దతుదారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో ఉంటా

- 11వ వార్డు అభ్యర్థి మధ్యపాగ మహేశ్

ప్రతిపక్షం, మొయినాబాద్, ఫిబ్రవరి 6 : తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి బాటలు వేస్తానని, యెన్కెపల్లి 11 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మధ్యపాగ మహేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన వార్డులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధి కాంక్షించి తనకు గౌన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

- 18వ వార్డు కౌన్సిల్ కాంగ్రెస్ అభ్యర్థి చేగూరి అరుణ రామకృష్ణ గౌడ్

ప్రతిపక్షం, మొయినాబాద్, ఫిబ్రవరి 6 : కాంగ్రెస్ పార్టీలో అభివృద్ధి సాధ్యమని 18వ వార్డు కౌన్సిల్ కాంగ్రెస్ అభ్యర్థి చేగూరి అరుణ రామకృష్ణ గౌడ్ అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో ఇంటింటికి తెరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 18వ వార్డులో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని తెలిపారు. వాటిలో డ్రైనేజీ , సిసి రోడ్లు, మురుగు కాలువలు వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూస్తానన్నారు. ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపిస్తే ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో వార్డును అన్ని



రంగాల్లో అభివృద్ధి చేస్తానని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డు ప్రజల నమ్మకం నా బలం

- కౌన్సిలర్ అభ్యర్థి బేగరి రాజు

ప్రతిపక్షం, మొయినాబాద్, ఫిబ్రవరి 6 : మొయినాబాద్ పట్టణంలోని 14వ వార్డులో బేగరి రాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందని, వార్డు ప్రజలు తమ పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలి పారు. ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తూ అంకితభావంతో, రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని స్పష్టం చేశారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, సమస్యల పరిష్కా



రమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదేళ్ల బాలుడిపై ఐదు వీధి కుక్కల దాడి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 6: ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. శివ (5) అనే బాలుడిపై ఐదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇంద్రేశం మున్సిపాలిటీలో శుక్రవారం చోటు చేసుకుంది. బాలుడు ఇంటి సమీపంలో బయట ఆడుకుంటుండగా కుక్కలు ఒక్కసారిగా మీద పడి విపరీతంగా కరవడంతో అరుస్తూ పరిగెత్తిన వదలకుండా కరిచాయి.బాలుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కుక్కలను తరిమికొట్టి తీవ్ర రక్తస్రావం కావటంతో బాలుడిని హుటాహుటిన సమీప ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి, పరిస్థితి ఆందోళనకరంగా



ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పటాన్‌చేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



అభివృద్దే ధ్యేయంగా కష్టపడి పనిచేస్తా

- ఇంద్రేశం 14 వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ గౌడ్

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 6 : ఇంద్రేశం మున్సిపాలిటీలోని 14వ వార్డులో బీఆర్ ఎస్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డగా మీ ముందుకు వచ్చాను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ఇంద్రేశం మున్సిపాలిటీ 14 వ వార్డు కౌన్సిల్ బీఆర్ఎస్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇంద్రేశం మున్సిపాలిటీలోని 14వ వార్డులో అనిల్ గౌడ్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం కొనసాగింది. గత ప్రభుత్వంలో అభివృద్ధిని చూడాలన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ మే నేటికీ కనిపిస్తుందన్నారు. వార్డులో ఉన్న సమస్యల పైన పూర్తి అవగాహన ఉందని అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యం అన్నారు. కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



గుండాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఓఎస్డీ

ప్రతిపక్షం, గుండాల, ఫిబ్రవరి 6: గుండాల పోలీస్ స్టేషన్‌ను ఓఎస్డీ నరేందర్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అన్నారు. స్టేషన్‌లో ఉన్న సదుపాయాలు, భద్రతా చర్యలు, సిబ్బంది హాజరు పరిస్థితిని పరిశీలించారు. స్టేషన్ పరిధిలో చట్టవ్యవస్థ పరిస్థితులపై సమాచారం తీసుకుని అవసరమైన సూచనలు అందించారు.అలాగే ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై సైదా రహుఫ్, గుండాల సీఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

గీతం స్కాలర్ రాంబాబుకు పీహెచ్ డీ

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 6 : ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్‌బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్‌టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి



క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్తసీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థులను నమ్మి మోసపోకండి

- 43వ డివిజన్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించండి

ప్రతిపక్షం, మంచిర్యాల, ఫిబ్రవరి 6: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 43వ డివిజన్ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని గాదె సత్యం కోరారు. డివిజన్లో కాంగ్రెస్ నాయకులు మోసపూరితమైన మాటలు చెప్పుతూ ఓటర్లకు ప్రలోభాలు చూపిస్తూ ఉన్నారన్నారు. వారి ప్రలోభాలకు 43వ డివిజన్ ప్రజలు మోసపోరాదని తెలిపారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకోని వారు ప్రస్తుతం ప్రజల ముందుకు వస్తూ నజరాణాలు చూపిస్తున్నారని తెలిపారు. వార్డు ప్రజలు వాటిని వార్డు అభివృద్ధికి పాటుపడేవారిని గెలిపించుకోవాలన్నారు. నిరంతరం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ నెల 11న జరిగే పోలింగ్ లో తనను భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాలనలో అన్నీ బంద్

- ప్రశ్నిస్తే బూతులే సమాధానం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 6: రేవంత్ రెడ్డి పాలనలో అన్నీ బంద్ అయ్యాయని, ప్రశ్నిస్తే బూతులే సమాధానం వస్తుందంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు కాంగ్రెస్ పాలనలో తాము పడుతున్న ఇబ్బందులను హరీష్ రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ పాలన చూశారు, ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూస్తున్నారని తెలిపారు. ఈ మధ్య కొంతమంది పంచాయతీ సెక్రటరీలు, ఉద్యోగులు నా దగ్గరకు వచ్చి వాళ్ళ బాధలు చెప్పుకున్నారనీ అన్నారు. వాళ్లతో నేను ఒక్కటే మాట అన్నా.. మీకు ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, పర్మినెంట్ చేసింది కేసీఆర్, జీతాలు పెంచింది కేసీఆర్ కానీ ఆయన్ను ఓడగొట్టి కాంగ్రెస్ ను గెలిపించింది మీరే కదా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఇప్పుడు




వాళ్ళు బాధపడుతున్నారనీ తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారనీ చెప్పారు. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది కేసీఆర్, రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వ, తాతకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.52,000 బాకీ పడింది. అత్తా, కోడలు ఇద్దరికీ రూ.2500 ఇస్తానని చెప్పి ఇద్దరికీ మొండిచేయి చూపించారని అన్నారు. ఉన్న కేసీఆర్ కిట్ బంద్ పెట్టాడు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశ పెట్టి కేసీఆర్ ఇచ్చే లక్ష రూపాయల చెక్కును కూడా నెలల తరబడి ఆపుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాకముందు ఇస్నాపూర్‌లో పవర్ హాలిడేస్ ఉండేవనీ, కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఇక్కడ పరిశ్రమల్లో ఓటీలు దొరికి నాలుగు రూపాయలు సంపాదించుకున్నారనీ గుర్తు చేశారు. ఇప్పుడు మళ్ళీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. ఫ్రీ బస్సు అని చెప్పి ఆటో వాళ్ళ పొట్ట కొట్టారు, మగోళ్లకు డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారనీ అన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన మహనీయుడు. అలాంటి పెద్దమనిషిని పట్టుకుని రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడనీ అన్నారు. అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే, నీ లాగుల తొండలు తీస్తా అంటాడు. మహిళలకు 2500 అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటాడు. తులం బంగారం ఏది అని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు. ఇదేనా ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాష అని విమర్శించారు. ఇస్నాపూర్ అభివృద్ధి కొనసాగాలన్నా, పేదల సంక్షేమ పథకాలు మళ్ళీ రావాలన్నా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి అని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.



59వ డివిజన్ సమస్యలు పరిష్కరిస్తా

ప్రతిపక్షం, మంచిర్యాల, జనవరి 6: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 59వ డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రశేఖర్ హండి తెలిపారు. తనను గెలిపిస్తే డివిజన్ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉన్నదని వార్డుకు ప్రత్యేకమైన ఎందుకు కేటాయించి వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



అండర్19 వరల్డ్‌కప్ ఫైనల్‌లో 175 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ ఆట అద్భుతం. 15 సిక్సులు, 15 ఫోర్లు బాదడం అసాధారణం. ఇందుకోసమే పుట్టాడా అన్నట్లుగా ఆ వేదికను తన సొంతం చేసుకున్నాడు. ఈ పిల్లాడు అంతర్జాతీయ క్రికెట్ తలుపులను వేగంగా, గట్టిగా తడుతున్నాడు. టీ20 వరల్డ్‌కప్ తర్వాత ఆ తలుపులు తెరుచుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు.
- భారత మాజీ స్పిన్నర్ అశ్విన్

ప్రాంతీయం



కరీంనగర్‌లో చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, ఫిబ్రవరి6: కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ ఒప్పదం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. "గంగులా నేనడుగుతున్నా... నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిందా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా?"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు సాయంత్రం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

బండి కేంద్ర మంత్రా..? కార్పొరేటరా..?

- బీజేపీ కరపత్రంలో అన్నీ అబద్ధాలే
- మాజీ మంత్రి గంగుల, మాజీ ఎంపీ వినోద్ కుమార్



ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, ఫిబ్రవరి 6: బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రా..? లేక కార్పొరేటరా..? అనేది ఆయనకే అర్థం కావడంలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఎద్దేవా చేశారు. బీజేపీ విడుదల చేసిన కరపత్రంలో అన్నీ అబద్ధాలే ఉన్నాయని తూర్పారబట్టారు. మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ తమ నివాసంలో నేడు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ పాల్గొని పలు రాజకీయ అంశాలపై మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాలపై వివరించారు. ఈ మీడియా సమావేశంలోమాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ విడుదల చేసిన కరపత్రం అబద్ధాలు పత్రం అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి లో బండి సంజయ్ కు అసలు సంబంధమే లేదన్నారు. గాంధీ విగ్రహం, కోర్టు చౌరస్తా అభివృద్ధి, మల్టీ పర్పస్ పార్క్ అభివృద్ధి ఇలా ఇందులోనూ బండి సంజయ్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. వైకుంఠ ధామం నేనే తెచ్చినా అని అబద్ధాలు చెబుతున్నారన్నారు. కేంద్ర మంత్రి హోదాలో ఒక్క అభివృద్ధి పని గాని, జీవో కూడా తెలీదన్నారు. ఇప్పటి వరకు రైల్వే బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేదన్నారు. సీఎం నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ బీ ఆర్ ఎస్ హయాంలో చేశామన్నారు. అలాగే పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై కూడా స్పష్టత ఇచ్చారు. ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆరఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, సుంకిచర్ల సంపత్ రావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.



మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యం

- కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
- సీపీఐ నేత చాడ వెంకట్ రెడ్డి

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, ఫిబ్రవరి 6: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 57వ డివిజన్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి లతశ్రీ కసిరెడ్డినే గెలిపించాలని సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కరీంనగర్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు సీపీఐ అభ్యర్థిని గెలిపించి మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్ సిపిఐ శ్రేణులంతా కలిసి పని చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ లోని 57వ డివిజన్ గణేష్ నగర్ లో లతశ్రీ గెలుపు కోసం ఇంటింటా తిరుగుతూ చాడ వెంకటరెడ్డి,నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి పార్టీలుగా కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని భారత దేశ స్వాతంత్రం కోసం ఈ దేశ ప్రజల ప్రగతి కోసం,సంక్షేమం కోసం పనిచేసిన పార్టీలని ఈ రెండు పార్టీల వల్లనే ప్రజాస్వామ్యం ఇంకా మనుగడ కొనసాగిస్తుందని, అనేక పర్యాయాలు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలు, సలహాలు సూచనల మేరకు అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందించిందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో 57వ డివిజన్ అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,నాగెల్లి లక్ష్మారెడ్డి,న్యాలపట్ల రాజు,గూడెం లక్ష్మీ,, బోయినీ తిరుపతి,సహాయ కార్యదర్శి పైడిపెల్లి రాజు,కాంగ్రెస్ నాయకులు పున్నం మహేశ్,మల్లిఖార్జున శైలజ,బత్తినీ చంద్రయ్య,కాళిదాస్ రేణుక తో పాటు సిపిఐ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోసం.. బీఆర్ఎస్, బీజేపీ నైజం

- కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, ఫిబ్రవరి 6: కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడానికి బీఆర్ఎస్, బీజేపీ మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. వారికి అభివృద్ధి చేయడం చేతకాదని ప్రజల నుంచి ఓట్లు వేయించుకోవడమే తెలుసు అని ఆరోపించారు. ప్రజలంతా బీఆర్ఎస్ బిజెపి పార్టీల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా రాజేందర్రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. 12వ డివిజన్ లో తిప్పారపు శ్రీనివాస్ స్వప్న, 32 వ డివిజన్ లో మహమ్మద్ అబ్దుల్ ఆహాదు నవీద్, 39వ డివిజన్ లో వేముల శ్రీనివాస్ కు మద్దతుగా రాజేందర్రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తే బాధ్యత తాము తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డారని భూములు కబ్జాలు చేశారని ఆరోపించారు. వందలాది కోట్లు అక్రమంగా సంపాదించారని బిజెపి నేతలది అదే పరిస్థితి అని విమర్శించారు. ఆయా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి రాజేందర్రావు భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్లో ప్రజలు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

అభివృద్ధిలో హుస్నాబాద్‌ను అగ్రగామిగా ఉంచుతాం

- ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, ఫిబ్రవరి 6: హుస్నాబాద్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి లో అగ్రగామిగా ఉంచుతామని మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి మీ సమస్యల్లో మీకు అండగా ఉండే నాయకులను గెలిపించాలని వారు కూడా వార్డు అభివృద్ధికి కృషి చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ లో 3 వ వార్డులో కొండ రజిత సత్యనారాయణ ,10 వ వార్డులో సావుల మంజుల,11వ వార్డులో పూదారి వర ప్రసాద్,16 వ వార్డులో వైద్యం కిరణ్ ప్రసాద్ ,17 వ వార్డులో కేడం లింగమూర్తి,20 వార్డులో గొపగాని శోభన్ బాబు లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన మంత్రి పొన్నం ప్రభాకర్ డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలతో కలిసి భారీ ర్యాలీగా అడుగడుగున జన నీరాజనంతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్తూ మహిళలు ,వృద్ధులు ,పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లు కి 500 బోనస్ , రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు ,ఇందిరమ్మ చీరలు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.హుస్నాబాద్ 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, రోడ్లు కనెక్టివిటీ, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి వ్యవస్థ,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, కొత్త చెరువు,పల్లె చెరువు అభివృద్ధి పనులు, ఎల్లమ్మ , పోచమ్మ ఆలయాల అభివృద్ధి,అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు, జంక్షన్ ల అభివృద్ధి , బస్ స్టేషన్ అభివృద్ధి , గ్రామగ్రామాన బస్ కనెక్టివిటీ , మహిళలకు ఉపాధి కోసం సెట్విన్ ద్వారా శిక్షణ , ఇండస్ట్రియల్ పార్క్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, హుస్నాబాద్ కి చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలకు రోడ్ల అభివృద్ధి ఇలా ప్రత్యేక ప్రణాళిక ద్వారా హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచుతున్నామని మున్సిపల్ ఎన్నికల్లో 20 కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తనకు మరింత బలం చేకూరి అభివృద్ధి లో అగ్రగామిగా ఉంచుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్డు పై ఉన్న వ్యాపారస్తుల తో మాట్లాడుతూ వారికి శాశ్వత పరిష్కారం చూపుతున్నామని భవిష్యత్ లో వరద ముంపు లేకుండా పనులు కొనసాగిస్తున్నాయి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, ఫిబ్రవరి 6 : కార్పొరేటర్ గా అవకాశం ఇవ్వండి 4వ డివిజన్ లో అభివృద్ధి చూపిస్తానంటూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉట్ల శంకర్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శుక్రవారం మాధవ నగర్ లో శంకర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తనకు ఈసారి కార్పొరేటర్ గా గెలిపించాలని డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానంటున్నారు. కాలనీల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు అయిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే కాలనీలు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మాధవనగర్ లో గ్రామ ప్రజల నుంచి ఆయనకు అపూర్వ స్పందన లభించింది.

అభివృద్ధి అంటే పారిపోవడమా?

- ప్రతిపక్షానికి షబ్బీర్ అలీ సూటి ప్రశ్న



ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, ఫిబ్రవరి 6: అభివృద్ధి అంటే పారిపోవడమా? అని ప్రతిపక్షానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూటి ప్రశ్న వేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలపై విమర్శల బాణాలు ఎక్కు పెట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దమ్ముంటే సమాధానం చెప్పండి, ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? అని ప్రశ్నించారు. ప్రజలు నిలదీస్తుంటే సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారు. అభివృద్ధి అంటే ఏంటి? అని, రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాదట! మరి ఇంకేది అభివృద్ధి? అని అడిగారు. ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధా... మేము ఈ గడ్డపై చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నామని, ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నామని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని, మీ గత చరిత్ర అంతా అవినీతిమయమని, దాన్ని నిరూపించే బాధ్యత మాదని అన్నారు. సాధ్యమైన పనులకి హామీ ఇస్తా అమలు చేసి చూపిస్తానని, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండని, వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నామని అన్నారు. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి" అని షబ్బీర్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



మరింత అభివృద్ధి చేస్తా

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, ఫిబ్రవరి 6: మరోసారి కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని ఆరవ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శివలింగారి ఉమారాణి అన్నారు. కాలనీ ల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు అయిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మాజీ సీఎం కేసిఆర్ ఆశీస్సులతో ముందుకెళ్తున్నారు. గత వేసవి కాలంలో డివిజన్ లో నీటి సమస్య తలెత్తగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత మున్సిపల్ పాలకవర్గంలో 6వ డివిజన్ లోరూ 9.5 కోట్లు మంజూరు చేయించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా చేయడం, యూజీడీ పనులు నిర్వహణ, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రజలు తనకు మరోమారు అవకాశం ఇచ్చి గెలిపిస్తే కాలనీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.



మద్యం తాగి డ్రైవ్ చేసిన 33 మందికి కోర్టు శిక్ష

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, ఫిబ్రవరి 6: కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, ఇలాంటి వారి పట్ల రాజీ పడే ప్రసక్తి లేదని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన 33 మంది వాహనదారులకు కోర్టు శిక్షలు విధించింది. వీరిలో 10 మందికి ఒక రోజు జైలు శిక్ష పడగా, అందరికీ కలిపి మొత్తం ₹35,500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్‌చంద్ర మాట్లాడుతూ మీ క్షణికానందం కోసం మద్యం తాగి వాహనం నడిపి, రోడ్డుపై వెళ్లే అమాయకుల ప్రాణాలను బలి తీసుకోవద్దన్నారు. మీ నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం వీధిన పడే ప్రమాదం ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో చిక్కితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని, ఇది మీ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించడమే మా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ వెల్లడించారు.



మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి లక్ష్యం

- బీజేపీ వల్లే మౌలిక వసతుల కల్పన

ప్రతిపక్షం, మంచిర్యాల, ఫిబ్రవరి 6: మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉండి తన సేవలను కొనసాగిస్తానని పట్టణంలోని నిరుపేదలందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తానని బిజెపి 57వ డివిజన్ అభ్యర్థి గాజుల ముఖేష్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం 57వ డివిజన్లో ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ మాట్లాడారు కార్పొరేటర్ గా డివిజన్ ప్రజలు ఆశీర్వదిస్తే మేయర్గా పదవీ బాధ్యతలు స్వీకరించి పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బిజెపిని 60 డివిజన్లో భారీ మెజార్టీతో గెలిపించి ప్రజలు ఓటు వేసి తమ పార్టీకి సహకరించాలని తెలిపారు కార్పొరేషన్ పరిధిలో ప్రజలందరికీ సుస్థిరమైన పాలన అందించి పట్టణ ప్రగతిని సాధిస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలో గల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. బిజెపి పార్టీకి ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నడూ లేని విధంగా పట్టణంలో అన్నితరగతుల ప్రజానీకానికి ఆమోదయోగ్యమైన పాలనను అందిస్తామన్నారు. ఈనెల 11న జరిగే పోలింగ్ నా ఓటర్లు కార్పొరేషన్ పరిధిలో గల 60 స్థానాలలో తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంత ప్రచారకులుగా వచ్చిన నిత్యపారిక, కేసరం సరళ, లత శ్రీ, బిజెపి సీనియర్ నాయకుడు విజయ్ బోరే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



41వ డివిజన్ అభివృద్ధి చేస్తా

ప్రతిపక్షం, మంచిర్యాల, ఫిబ్రవరి 6: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 41 డివిజన్ ను అభివృద్ధి చేస్తానని బీజేపీ కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న ఆకుల అన్నపూర్ణ తెలిపారు. శుక్రవారం 41 వ వార్డులో తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, కేంద్ర నిధులతో 41 వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. డ్రైనేజీలు నిర్మించి పరిశుభ్రమైన వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గత పాలకులు చెత్తాచెదారంలో డివిజన్లోనే వదిలిపెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. కొంతమందికి అర్హులైన వారికి డివిజన్లో వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు అర్హులైన వారికి అందలేదని వారికి పెన్షన్లు అందే విధంగా తమ వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తమరు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

“



ఆర్మీ మాజీ చీఫ్ నరవణెతో ప్రభుత్వానికి ఎలాంటి సమస్య లేదు. ఆయన్ను తాము గౌరవిస్తాం. నరవణె పుస్తకాన్ని నిషేధించలేదు. రక్షణ శాఖ ఇంకా క్లియరెన్స్ ఇవ్వలేదు. మీకు కరెక్ట్ అనిపించింది చేయండని సాయుధ దళాలకు మోదీ స్వేచ్ఛనిచ్చారు. 'అరుణాచలీస్.. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి' అని నెహ్రూ చెప్పినట్లుగా ప్రధాని చేయలేదు".

- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ప్రాంతీయం

కల్వకుంట్ల కుటుంబంతో సీఎం రేవంత్ లాలూచీ

- ఎంపీ ధర్మపురి అరవింద్



ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: కల్వకుంట్ల కుటుంబంతో లాలూచీపడిన సీఎం రేవంత్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను కాపాడుతున్నట్లు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం గజ్వేల్ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కెసిఆర్ బాటనే నడుస్తూ గత ప్రభుత్వ అవినీతితో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నట్లు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వందల కోట్లు దండుకున్న కెసిఆర్, హరీష్ రావుకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కేంద్రం నుండి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సాధిస్తూనే ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనికి కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో జైలు పాలైన కవిత గత ప్రభుత్వ అవినీతి, కెసిఆర్ కుటుంబ బండారం బయట పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండి సిపిఐకి అప్పగించిన కాళేశ్వరం కేసులో చర్యల కోసం డిమాండ్ చేయడం కన్నా ముందుగా ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధ్యులైన వారిని వెంటనే జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నాగు ముదిరాజ్, రవీందర్ రెడ్డి, పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.



మల్లన్న ఆలయ ఏఈఓగా విధుల్లో చేరిన సుదర్శన్

ప్రతిపక్షం, కొమురవెల్లి, ఫిబ్రవరి 6: కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి దేవాలయ సహాయ కార్య నిర్వహణ అధికారిగా ఆర్.సుదర్శన్ విధుల్లో చేరారు. శుక్రవారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి దర్శనం చేస్తున్న అనంతరం ఈవో వెంకట్ సమక్షంలో విధుల్లో చేరారు ఈ సందర్భంగా 2019వ సంవత్సరంలో కొమురవెల్లి మల్లన్న దేవాలయం నుండి శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం బాసర దేవాలయానికి డిప్యూటేషన్ పై బదిలీ కాగా దేవాదాయశాఖ కమిషనర్ డిప్యూటేషన్ ఉత్తర రద్దు చేస్తూ కొమరవెల్లి దేవాలయాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున శుక్రవారం మల్లన్న టెంపుల్ లో విధుల్లో చేరగా కార్యనిర్వాహణాధికారి టంకాశాల వెంకటేష్ విధుల్లో చేర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, చిన్న మల్లికార్జున్, జగదీశ్వర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్ ధర్మకర్త మండలి సభ్యులు సార్ల లింగం దేవాలయ సిబ్బంది శంకర్ శర్మ, మధుకర్, సిద్దయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ నిధులు పక్కదారి

- జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్

ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నిధులు పక్కదారి పట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం అడిగినన్ని నిధులు కేటాయిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ అభ్యర్థి పల్పనూరి కల్పన రవీందర్ రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే కల్పన రవీందర్ రెడ్డికి మద్దతు ఇచ్చి కమలం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. నిస్వార్థంగా, నిజాయితీగా, సేవలందించే అభ్యర్థులను ప్రోత్సహించడం బాధ్యతగా గుర్తించాలని, ఇప్పటివరకు గజ్వేల్ పట్టణంలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రైల్వే లైన్ ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర వాటికి కేంద్ర నిధులు మంజూరీ చేసినట్లు స్పష్టం చేశారు. ఖజానా ఖాళీ చేసిన ప్రస్తుత కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరీ చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుందని వివరించారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రతిపక్షం, దుబ్బాక, ఫిబ్రవరి 6: ఈనెల 11న మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దుబ్బాక పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, వారి భద్రతకు భరోసా కల్పించేందుకే పట్టణ పుర వీధుల్లో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా ట్రైనీ ఐపీఎస్ ఆఫీసర్ ఆయేషా ఫాతిమా తెలిపారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఆందోళనలు జరిగే అవకాశం ఉన్నట్లయితే ప్రజలు తక్షణమే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సిఐ రాజేష్, దుబ్బాక, బొంపల్లి, మిరుదొడ్డి ఎస్సైలు కీర్తిరాజు, హరీష్, సమత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ వివరాలను
పోర్టల్‌లో పొందుపరచాలి

- జిల్లా కలెక్టర్ హైమవతి

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, పిబ్రవరి 6: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ వివరాలను హౌసింగ్ పోర్టల్ లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె హేమావతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హౌసింగ్,టు బిహెచ్కె హౌస్ లను నిర్మించిన ఆర్&బి, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తిస్థాయి రికార్డులను గృహ నిర్మాణ శాఖకు అందించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ సంబంధించిన పూర్తి వివరాలను హౌసింగ్ పోర్టల్ లో పొందుపరచాలని అన్నారు. అదేవిధంగా నిర్మాణం పూర్తయిన టు బిహెచ్కె లను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈడబ్ల్యుఐడీసీ ఇఇ లు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆగాపే ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రతిపక్షం, దౌల్తాబాద్, ఫిబ్రవరి 6: దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన అక్కముల కనకయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. అక్కముల కనకయ్య మృతితో కనకయ్య ముగ్గురు కూతుర్లు, శ్రావణి, శ్రీవల్లి, లక్కీ భార్య కవిత, కుటుంబం దయానియా పరిస్థితిలో ఉన్నారు. అక్క ముళ్ళ కనకయ్య కుటుంబ పరిస్థితి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్ మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్ పిలుపు మేరకు, స్పందించిన ఆగాపే సంపూర్ణ సువార్త సంఘం ట్రస్ట్ సభ్యులు నర్రా నవీన్, ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 75 వేలు ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నర రాజేందర్ నవీన్ మాట్లాడుతూ. కనకయ్య కూతుళ్ళ చదువు ఖర్చుల కు అండగా ఉంటామని కుటుంబానికి కొండంత భరోసా కల్పించారు. కార్యక్రమంలో డాకూరి నాగేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జేఎన్టీయూ ప్రిన్సిపల్ ప్రభాకర్, రాకేష్ ఆర్ పావుల్, జె స్వామి, సల్ల స్వామి, నరేష్, సామేలు, నర్రా శ్రీను తదితరులు ఉన్నారు.

బీసీల అభివృద్ధిని అడ్డుకున్న బీఆర్ఎస్ పార్టీ

- పథకాలతో పేదలను ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ ఎన్నికల ఇన్చార్జి శ్రీశైలం గౌడ్



ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకాలతో పేదలను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి నవ్యశ్రీ, షహనాజ్ సమీర్, గాజుల భారతమ్మ, కొండల్ రెడ్డి తదితరులకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలు అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో 2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీతోపాటు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ 42 శాతం రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉండగా, బిఆర్ఎస్ పార్టీ నేతలు కోర్టుల్లో కేసులు వేయించి వారి అభ్యున్నతిని అడ్డుకున్నట్లు ఎద్దేవా చేశారు. గజ్వేల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా సీఎం రేవంత్ రెడ్డి నుండి అధిక నిధులు సాధించవచ్చని చెప్పారు. అంతేగాకుండా మల్లన్న సాగర్ ముంపు బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు చేర్చుతుండడంతో వారి వారి జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వార్డుల పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

- ముంపు బాధితులు బీఆర్ఎస్ నేతలను నిలదీయాలి
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట

ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పూర్తి చేయాలంటే మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి షరీఫ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాల ఫలితంగా రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు అసంపూర్తిగా ఉన్నాయని విమర్శించారు. అంతేకాకుండా తాగునీటి సమస్య, లోపించిన పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అయితే మల్లన్న సాగర్ నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులు బిఆర్ఎస్ నేతలను నిలదీయాలని పిలుపు ఇచ్చారు. నిర్వాసితులను నమ్మించి గొంతు కోసిన కేసీఆర్, హరీష్ రావులు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను పేదలకు వర్తింపజేయడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా వాటి పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పార్టీ నాయకులు కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అవకాశం ఇవ్వండి...అభివృద్ధి చేస్తా

- 18 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఆకుల దేవేందర్

ప్రతిపక్షం, దుబ్బాక, ఫిబ్రవరి 6: ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి చేస్తానని దుబ్బాక మున్సిపాలిటీ 18 వార్డు స్వతంత్ర అభ్యర్థిగా గాజుల గుర్తుపై పోటీ చేస్తున్న ఆకుల దేవేందర్ వార్డు ప్రజలను కోరారు. శుక్రవారం వార్డు ప్రజలతో కలిసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరించి గెలిపించాలని కోరారు. మీలో ఒక్కడిగా మీ కష్ట సుఖాలు తెలిసిన వాడిగా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ ,మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తనన్నారు. కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో18 వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గాజుల గుర్తుపై ఓట్లు వేసి బారి మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మార్పుతో పాటు ప్రజాసేవ జీవిత ఆశయం

- బీజేపీ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్



ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 11న జరగబోయే ఎన్నికల్లో భాగంగా గురువారం నాడు భారతీయ జనతా పార్టీ ప్రచారం 4 వ వార్డులో జోరుగా సాగింది. వార్డు అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై ఈ సారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, 4వ వార్డులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో గ్రంథాలయాన్ని పునరుద్ధరిస్తామని, సిసి రోడ్లను మెరుగుపరుస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి వార్డు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎన్నికల్లో డిపాజిట్ రాని వ్యక్తులు
బీరాలు పలకడం సిగ్గుచేటు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ప్రతిపక్షం, దుబ్బాక, ఫిబ్రవరి 6: ఎమ్మెల్యే ఎన్నికల్లో డిపాజిట్ రాని వ్యక్తులు బీరాలు పలకడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట లో గోవిందగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి , బూర బాబు, వనం రమేష్, మూర్తి సంధ్య శ్రీనివాస్ రెడ్డి లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఎన్నికల్లో డిపాజిట్ రాని వ్యక్తులు, మేము అధికారం లో ఉన్నామని బీరాలు పలుకుతున్నారని, ధర్మాజీపేట కు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. మహిళలకు రూ.2500పించిన్, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం, పించిన్ పెంపు ఏమయిందని, రైతు భరోసా వస్తుందా అని అయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని జబ్బలు చరుచుకునే కాంగ్రెస్ నాయకులు మల్లన్న సాగర్ ఉప కాలువలు ఎందుకు నిర్మించడం లేదని ఆయన ప్రశ్నించారు.. పార్లమెంట్ దుమ్మా కొట్టి ఢిల్లీ కెల్లి ప్రత్యేక విమానంలో వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓరుగపెట్టిందేమి లేదన్నారు. దుబ్బాకకు రైలో,నిదులో తెస్తాడు అనుకుంటే నన్ను,కెసిఆర్ ను తిట్టడానికే వచ్చిండన్నారు. రేవంత్ సర్కార్ రెండేళ్లు గడిచినా పైసా పనిచేయలేదని, బీజేపీ తో ఒరిగేదేమి లేదన్నారు. మరో రెండేళ్లలో మన ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ధర్మాజీపేట లో ఎక్కడికి వెళ్లినా కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రతి భక్తుడికి ధార్మిక బాధ్యత ఉండాలి. హిందూ దేవుళ్లను అవమానిస్తే మౌనం వీడాలి. కులం, ప్రాంతం, భాష వేరైనా ధర్మం ఒక్కటే. ఎవరి కర్మకు వారిని వదిలేసే పద్ధతి మారాలి. మన ధర్మాన్ని అవమానిస్తే పోరాడాల్సింది మనమే. భక్తులుగానే కాదు.. ధర్మ రక్షకులుగా మారాలి. హిందూ ధర్మ రక్షణ అంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదు. మన విశ్వాసాలను కాపాడుకోవడమే.
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్

ప్రాంతీయం

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 11న సెలవు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, ఫిబ్రవరి 6: రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు సౌకర్యం కల్పించేందుకు ఈ నెల 11వ తేదీన పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అలాగే, ఎన్నికల పోలింగ్ నిర్వహించే అన్ని భవనాలు, సంస్థలకు ఫిబ్రవరి 10న కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, భవనాలకు ఫిబ్రవరి 12 (గురువారం), 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఎన్నికలు జరుగనున్న నాలుగు మున్సిపాలిటీలలో ఓటు హక్కు కలిగి ఉండి, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా సెలవు వర్తిస్తుందని తెలిపారు. అలాగే నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్-1981 ప్రకారం ఆయా మున్సిపాలిటీల పరిధిలోని బ్యాంకులకు కూడా సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, ఫిబ్రవరి 6: మెదక్ పట్టణ అభివృద్ధిని కోరుకునేవారు పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని పలు మసీదుల వద్ద ముస్లిం సోదరులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో పట్టణ అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే రోహిత్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని, అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. దేశంలో బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి అభివృద్ధిని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన మంత్రి మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేట తరహాలో మెదక్ ని అభివృద్ధి చేయడం అనేది వచ్చే అబద్ధమని ఇది ప్రజలందరికీ తెలిసి ద్దిపేట లాగా మెదక్ అభివృద్ధి చెందాలని మెదక్ లో ఉన్న వివిధ కార్యాలయాలతో పాటు మెదక్ అభివృద్ధిని అడ్డుకున్నది కేవలం మాజీ మంత్రి హరీష్ రావు అని ఇక్కడ నిధులను అక్కడికి తీసుకెళ్లి సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల లను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు కావున ప్రజలందరూ మరోసారి ఆలోచించి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ అభ్యర్థులు కొరవి రాములు. అరుణార్థి వెంకటరమణ. బొందుల కృష్ణ. తుడుపునూరు శివరామకృష్ణ. కానుగు రాధిక భూపతిరాజ్. కాంగ్రెస్ నాయకులు. జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్. పట్టణ అధ్యక్షులు గంగాధర్. నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ అభ్యర్థి



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, ఫిబ్రవరి 6 : మెదక్ మున్సిపల్ ఎన్నికలలో 24 వ వార్డు అభ్యర్థి కానుగు రాధిక భూపతి రాజు వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఇంటిటా తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల ప్రార్థి అని ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే వార్డులలో సిసి రోడ్ విద్యుత్ సమస్య పలు రకాల సమస్యలను పరిష్కరిస్తామని ఆమె అన్నారు. వార్డులలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ప్రజాసేవ నిరంతర పనిచేస్తామని వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కానుగు రాధిక భూపతి రాజు తెలిపారు ఈ ప్రచారంలో అత్యధికంగా యువజన సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కల్లబొల్లి మాటల కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి



ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: గత అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను విస్మరించి తిరిగి మాయమాటలతో మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక 15 వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుల్ల మీనా బీరయ్య గెలుపుకు మద్దతుగా ర్యాలీలో పాల్గొంటూ ఓటర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత ఏర్పాటైన కెసిఆర్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు రైతులకు మహిళలకు వివిధ పథకాల ద్వారా ఆదుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం కులమతాలకతీతంగా పండుగలకు బట్టలతోపాటు నిత్యవసర సరుకులను, కెసిఆర్ కిట్టు, రైతు బీమా, ప్రసూతి సహాయం అందజేసి ప్రతి కుటుంబానికి ఆసరగా నిలిచారని గుర్తు చేశారు. నేడు అధికారంలో ఉన్నామని అహంకారంతో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "తెలంగాణ బాపు" కెసిఆర్ ను అవమానించే విధంగా మాట్లాడడం శోచనీయమన్నారు. ఏది ఏమైనాప్పటికీ రాష్ట్రంలో పాలించే అధికార పార్టీ మెడలు, అహంకారం వంచాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అధికార పార్టీ అహంకారాన్ని అనగదొక్కాలని ప్రతాపరెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.





పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, ఫిబ్రవరి 6: గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, పాత కార్మికులను యధావిధిగా కొనసాగించాలని, ఆన్లైన్లో పేర్లు లేని వారిని ఆన్లైన్లో వెంటనే చేర్చాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు అధికారి యూనిస్, డీపీఓ యాదయ్యకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించక పోవడం తో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బయట అప్పులు అడిగిన ఇవ్వడం లేదన్నారు. ప్రతినెల 5వ తేదీలలో వేతనాలు ఇవ్వాలని పాత కార్మికులను తొలగించరాదని యధావిధిగా కొనసాగించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో బూతుల దగ్గర పనులు చేసినవారికి ఇప్పటివరకు మెదక్ ,ఘనపూర్, శివంపేట్ ఇతర కొన్ని మండలాలలో టీఏ, డిఏ లు చెల్లించలేదన్నారు.మండల ఎంపిడిఓ అధికారులకు బడ్జెట్ వచ్చిందని డీపీఓ గారు చెప్పారన్నారు.సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదన్నారు. ప్రతినెల సబ్బులు ,నూనెలు,బెల్లం ఇవ్వాలని ఆన్లైన్లో పేర్లు లేని వారిని ఆన్లైన్లో వెంటనే చేర్చాలని ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని వారు కోరారు. ఏడుపాయలలో డ్యూటీ కి వెళ్ళిన వారికి రోజుకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏడుపాయల జాతర సందర్భంగా పనుల కోసం వెళ్లిన పారిశుద్య కార్మికులకు భోజన,వసతులు సరిగా కల్పించాలని లేకపోతే కార్మికులు వెళ్ళారని చెప్పారని అన్నారు.పై సమస్యల పరిష్కారం కోసం డీపీఓ యాదయ్య గారు సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. గుర్తింపు కార్డులు, యూనిఫామ్, సబ్బులు, నూనెలు, సేఫ్టీ పరికరాల కోసం మండలాలకు సర్క్యులర్ పంపుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సంతోష్ కార్మికులు అర్జయ్య, శివయ్య పాల్గొన్నారు.




బీసీ రిజర్వేషన్ అడ్డుకున్న వ్యక్తికి బీఆర్ఎస్ టికెటా?

- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి

ప్రతిపక్షం, గజ్వేల్, ఫిబ్రవరి 6: ష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అడ్డుకున్న బుట్టెం మాధవరెడ్డికి బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ కౌన్సిలర్ టికెట్ ఇవ్వడం సిగ్గుచేటని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ వ్యతిరేకమని మొదటి నుండి జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్తుండగా, కౌన్సిలర్ టికెట్ ఇవ్వడం ద్వారా బహిర్గతం అయిందన్నారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతు పలుకుతున్నట్లు దొంగ మాటలు చెప్పిన బిఆర్ఎస్ అసలు నైజం బయటపడిందని ఎద్దేవా చేశారు. 60 శాతం పైగా ఉన్న బీసీల అసలు ద్రోహి బిఆర్ఎస్ పార్టీయేనని, దీనిని దృష్టిలో పెట్టుకొని బలహీనవర్గాల ప్రజలు గమనించాలని సూచించారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న మాధవరెడ్డిని బహిష్కరించని పక్షంలో జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆ పార్టీలోని బలహీన వర్గాల నేతలు కళ్ళు తెరిచి కేటీఆర్, హరీష్ రావులను నిడదీయాలన్నారు.

రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి: సీఐటీయూ



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, ఫిబ్రవరి 6: రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేస్తూ మెదక్ రైల్వే స్టేషన్ ముందు శుక్రవారం మెదక్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కోశాధికారి కే నర్సమ్మ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తున్నది అన్నారు. ప్రైవేట్ రైలు కేవలం ఆదాని, అంబానీల లాంటి కార్పొరేట్ల కోసమే, వారి లాభాల కోసమే తీసుకొస్తున్నది అన్నారు.రైల్వే భద్రత కోసం, రైల్వే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో రైల్వే ఉద్యోగులు కార్మికులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేశం, సత్యం, కార్మికులు రామవ్వ, కమల, కొమురయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా మహేందర్ రెడ్డి

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, పిబ్రవరి 6: చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన రెడ్డి మహేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు నియామకపత్రాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియమించబడ్డ మహేందర్ రెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే సంబందావర్గాల అభివృద్ధి చెందుతాయన్నారు. నూతనంగా నియమకమైన మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి కి ,కిసాన్ సెల్ నాయకులూ మహిపాల్ రెడ్డి కి ,నాయిని నరసింహా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ బీసీ సెల్ మండల అధ్యక్షులు ,వార్డ్ మెంబెర్ బంక చిరంజీవి ,మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ కల్లూరి నర్సింలు ,చిన్నకోడూరు గ్రామా శాఖ అధ్యక్షులు గుడిమళ్ల ,మల్లేశం ,గుండు వెంకట్, కుమార స్వామి ,ఒగ్గు కిసాన్, కర్ణాకర్, యేసు కనకయ్య ,కొట్టాల వెంకట్ రెడ్డి ,మట్ట మల్లారెడ్డి, రాజు ,గణేష్,సురేష్,కృష్ణ,రవి ,రాజనర్సింలు ,మల్లేశం, పంజా కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం


ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, ఫిబ్రవరి 6: కలిసికట్టుగా ఉంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమేనని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం, జిల్లా అధ్యక్షుడు దూబల శ్రీశైలం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎనసన్ పల్లి బైపాస్ రోడ్డులో సిద్దిపేట లిఫ్ట్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం, జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం పాల్గొని కొబ్బరికాయలు కొట్టి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 రంగాల భవన నిర్మాణ కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ కార్డు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. లేబర్ కార్డు ఉన్నవారికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. నూతనంగా ప్రారంభించుకున్న సిద్దిపేట లిఫ్ట్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ కు 14 రంగాల భవన నిర్మాణ రంగా కార్మికుల సంఘాల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.ఆర్. కె.ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, మల్లేశం, ఎల్లం పలువురు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలు విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ అమీద్ ఆదేశాలు



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, పిబ్రవరి 6: జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ అమీద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 12, 13, 14తేదీలలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన సుమారు 7 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా, క్యారం, చెస్, కరాటే, బేస్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, హాకీ తదితర మొత్తం 25 క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు వివిధ శాఖలకు విధులు కేటాయించినట్లు పేర్కొని, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల సందర్భంగా పారిశుద్ధ్యం, గ్రౌండ్ సిద్ధం, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, క్రీడాకారులకు భోజనం మరియు వసతి, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోటీల నిర్వహణకు ఫిజికల్ డైరెక్టర్లు, సిబ్బందిని నియమించడంతో పాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డీపీఆర్ఓ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్, ఎస్సీడీఓ హమీద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.



కరువుతో కటకటలాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నాం. ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉద్యాన ఉత్పత్తులు రాయలసీమ నుంచి వస్తున్నాయి. డ్రిప్ ఇరిగేషన్ సహా వివిధ రకాలుగా ఈ ప్రాంతానికి నీరిచ్చాం. మచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ఉంచుకుని రాయలసీమ లిఫ్ట్ పేరిట వైసీపీ డ్రామాలు ఆడుతోంది. ఎలాంటి అనుమతులూ లేవని ఎన్జీటీ దానిని నిలిపేసింది.
- ఏపీ సీఎం చంద్రబాబు

మీకు అనువైన పద్ధతులనే ఎంచుకోండి


- పరీక్షాపే చర్చాలో విద్యార్థులతో ప్రధాని మోడీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: తమకు అనువుగా అనిపించే పరీక్షల ప్రిపరేషన్ పద్ధతిపై నమ్మకం ఉంచాలని విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బలమైన ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయం సాకారం అవుతుందని ఆయన తెలిపారు. పరీక్షల ప్రిపరేషన్ పద్ధతిపై ఎవరైనా సలహాలను ఇచ్చినా స్వీకరించి, వాటిలో నుంచి తమకు వ్యక్తిగతంగా పనికొచ్చే అత్యుత్తమ పద్ధతిని ఎంపిక చేసుకోవాలని స్టూడెంట్స్‌కు సూచించారు. అనువైన పద్ధతిలో ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయితేనే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. వివిధ రకాల ప్రిపరేషన్ పద్ధతుల గురించి అతిగా ఆలోచించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యార్థులకు ఆయన చెప్పారు. సీబీఎస్ఈ, ఐఎస్‌సీఈ, రాష్ట్రాల బోర్డు పరీక్షల తేదీలు సమీపించిన వేళ శుక్రవారం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వరుసగా 9వ ఏడాది పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అధికారులు ఎంపిక చేసిన పలువురు ఎగ్జామ్ వారియర్స్ (విద్యార్థులు) ప్రధానితో ఈ చర్చలో పాల్గొన్నారు.

ఇంటర్నెట్‌లో టైం వేస్ట్ చేసుకోకండి

"డేటా చౌకగా వస్తోంది కదా అని ఇంటర్నెట్‌లో టైం వేస్ట్ చేసుకోకండి. సరదాగా గేమ్స్ ఆడుతూ కాలాన్ని గడిపేయకండి. డబ్బుపై ఆశతో గేమ్స్ ఆడితే జీవితాలు నాశనం అవుతాయి. అందుకే మా ప్రభుత్వం జూదం లాంటి ఆటలను ప్రోత్సహించడం లేదు. ఆన్‌లైన్ జూదానికి వ్యతిరేకంగా మేం ఒక చట్టాన్ని కూడా చేశాం. అయితే గేమ్స్ ఆడటంలోనూ ఒక నైపుణ్యం దాగి ఉంటుంది. గేమ్స్ ఆడేవారు స్పీడ్‌గా స్పందించాల్సి ఉంటుంది. ఈ అంశాన్ని అప్రమత్తతను అలవర్చుకోవడానికి, స్వీయ వికాసానికి వాడుకోవచ్చు" అని విద్యార్థులకు ప్రధాని మోదీ సూచించారు.







పాకిస్తాన్ మసీదులో ఆత్మాహుతి దాడి

- 31 మంది మృతి.. 169 మందికి గాయాలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్ ఇస్లామాబాద్‌లోని షెహజాద్ ప్రాంతంలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. షియా మసీదు లోపల జరిగిన పేలుడులో దాదాపు 31 మంది మరణించగా, 169 మంది గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. పోలీసులు క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఇస్లామాబాద్‌లోని అన్ని ప్రధాన ఆస్పత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. పోలీసుల సమాచారం ప్రకారం, దాడి చేసిన వ్యక్తిని మసీదు గేటు వద్దనే భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అయితే అక్కడే తన వద్ద ఉన్న బాంబును పేల్చుకోవడంతో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ప్రభావంతో మసీదు ప్రాంగణం మొత్తం దెబ్బతింది. దాడి నేపథ్యంలో ఘటనా ప్రాంతంలో భద్రతా దళాలు పెద్ద ఎత్తున మోహరించాయి. పేలుడు జరిగిన ప్రదేశంతో పాటు చుట్టుపక్కల గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే, ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా ఈ దాడికి బాధ్యత వహిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, దాడి చేసిన వ్యక్తి విదేశీ పౌరుడై ఉండవచ్చని, తెహ్రీక్‌ఎతాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. శుక్రవారం ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఆయన రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం గురువారం వచ్చారని ఓ అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. 'పౌరులపై దాడులు చేయడం హేయమైన చర్య' అని జర్దారీ పేర్కొన్నారు. అదే విధంగా, సెనెట్ ప్రతిపక్ష నేత అల్లామా రాజా నాసిర్ అబ్బాస్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. 'ప్రార్థనా స్థలాలపై దాడి చేయడం మానవత్వం, మతం, సామాజిక విలువలపై ప్రత్యక్ష దాడి. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం' అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ఇస్లామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఇర్ఫాన్ నవాజ్ మెమన్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. ఈ పేలుడులో 80 మందికి పైగా గాయపడ్డారని, 15 మృతదేహాలను వేర్వేరు ఆసుపత్రులకు తరలించామని పేర్కొన్నారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలిలో సహాయక చర్యలు ప్రారంభించాయని తెలిపారు. పేలుడు శబ్దాలు చాలా దూరం వరకు వినిపించాయని చెప్పారు. అయితే, ఈ దాడికి సంబంధించి దర్యాప్తు జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

ఇండియాపై దాడులు చేస్తాం.. కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తాం

- లష్కరే తొయిబా నేత అబ్దుల్ రెహమాన్ నక్వీ

ఇస్లామాబాద్: లష్కరే తొయిబా తీవ్రవాద సంస్థకు చెందిన కీలక నేత ఇండియాకు హెచ్చరికలు జారీ చేశాడు. లష్కర్ అగ్రనేతల్లో ఒకడయిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ నక్వీ ఒక కార్యక్రమంలో ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు. దేశాన్ని విడదీస్తామని, ఢిల్లీని వణికిస్తామని, కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని బహిరంగంగా ప్రకటించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడి వారు నిర్వహించుకునే కాశ్మీర్ సమగ్రతా దినం సందర్భంగా పాక్‌లోని లాహోర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రెహమాన్ నక్వీ పాల్గొన్నాడు.



ఈ సందర్భంగా నక్వీ మాట్లాడుతూ అఖండ భారతాన్ని ఖండఖండాలుగా చేస్తామన్నాడు. "అఖండ భారతాన్ని విడదీస్తాం. ఆగ్రాను మండిస్తాం. ఢిల్లీని వణికిస్తాం. జమ్మూకాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తాం" అని నక్వీ అన్నాడు. ఇండియాలోని ప్రధాన నగరాలపై దాడులు చేయాలని అక్కడివారికి పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాశ్మీర్‌కు విముక్తి కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నక్వీకి 26/11 పేలుళ్లకు సంబంధం ఉంది. దేశంలో అనేక దాడులకు సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్‌తో కూడా అతడికి సన్నిహిత సంబంధాలున్నాయి. నక్వీ బహిరంగ వ్యాఖ్యల ద్వారా పాకిస్తాన్.. ఇండియాకు వ్యతిరేక శక్తులకు ఎలా ఆశ్రయం ఇస్తుందో మరోసారి ప్రపంచానికి తెలిసింది.

మా ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ము లేదు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ప్రధాని నరేంద్రమోదీ పై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీ మళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు.



రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైన్నా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని స్పందించలేదని ఖర్గే చెప్పారు. ఆయన కేవలం 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్లు అని ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించంగానే అధికార పక్షం మొత్తానికి నొప్పి కలిగిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

గర్భం కొనసాగించాలని ఒత్తిడి చేయలేం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఒక మహిళను తన ఇష్టానికి వ్యతిరేకంగా గర్భం కొనసాగించాలని ఒత్తిడి చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తన 30 వారాల గర్భాన్ని తొలగించుకోవడానికి ఓ బాలికకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఆ బాలిక తన గర్భాన్ని తొలగించుకోవడానికి (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీఎంటీపీ) అనుమతిని నిరాకరిస్తూ ఆమె తన గర్భాన్ని కొనసాగించాలని, ప్రసవం తర్వాత పుట్టే శిశువును దత్తతకు ఇవ్వవచ్చని ఆదేశిస్తూ బాంబే హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం పక్కనపెట్టింది.




ఒక మహిళ ఇష్టానికి విరుద్ధంగా తన గర్భధారణను పూర్తిచేసుకోవాలని ఏ న్యాయస్థానం ఒత్తిడి చేయలేదని సుప్రీంకోర్టు తెలిపింది. బిడ్డను కనాలో వద్దో నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉంటుందని న్యాయస్థానం తెలిపింది.

చదువు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. కానీ, పిల్లలకి అంత త్వరగా పిల్లలకి చదువు విలువ అర్థం కాదు. అందుకే, వారు ప్రతీసారి చదవడాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ, మనం అలానే చూస్తూ ఉండలేంగా. పిల్లల చేత చదివించాలని తాపత్రయపడతాం. అందుకోసం ఎప్పుడు చదవమంటూ వెంటపడుతూనే ఉంటాం. కానీ, దీనిని పిల్లలు అదో పనిష్‌మెంట్‌లా ఫీల్ అవుతుంటారు. అలా కాకుండా పిల్లలే వారంతట వారే చదివేలా చేయడానికి కొన్ని టెక్నిక్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

పిల్లలు చదవడం లేదా!



చదువు అనేది పిల్లల భవిష్యత్‌ని బంగారంగా మారుస్తుంది. అందుకే, వారిచేత ఎలా అయినా చదివించాలని ప్రతీ పేరెంట్ చాలా ఆరాటపడతారు. ఉదయం, చదువు ఏదో టైమ్‌లో చదవమని అంటూనే ఉంటారు. కొంతమంది పిల్లలకి ఈ మాట చెప్పకుండానే వారంతటా వారు చదువుతారు. కానీ, కొంతమందికి మాత్రం వెంటపడి మరీ చదవమని గుర్తుచేస్తూనే ఉండాలి. దీంతో పిల్లలు ఇంట్రెస్ట్ చూపకపోగా పెద్ద నసలా భావిస్తారు. కానీ, ఇలాంటి విసుగుపాట్లు లేకుండా పిల్లలకి చదువుపై ఇంట్రెస్ట్ వచ్చి వారంతట వారే చదువుకునేలా ఉంటే ఎంత బాగుంటుంది. అందుకోసం కొన్ని చిట్కాలు ఉన్నాయని చెబుతున్నారు ఎక్స్‌పర్ట్స్. వాటిని మనం స్ట్రిక్ట్‌గా ఫాలో అయితే పిల్లలు కూడా అంతే స్ట్రిక్ట్‌గా కాదు కాదు అంతే ఇష్టంగా పిల్లలు చదువుకుంటారు.. దీనికోసం పేరెంట్స్ ఏం చేయాలో తెలుసుకోండి.



టైమ్ పెట్టడం

మనకి ప్రతీ పనికి ఓ టైమ్ ఉన్నట్లు పిల్లలకి కూడా టైమ్‌ని సెట్ చేయండి. రోజంతా చదవడమంటే ఎవరికైనా కష్టమే. కాబట్టి, వారికి కాస్తా ఆటలకు, పాటలకి టైమ్ కేటాయిస్తూనే చదువుకు కూడా ఓ టైమ్ పెట్టేయండి. చదువు అయిపోగానే ఎంతసేపైనా ఆడుకోవచ్చు అని చెప్పండి. దీంతో పిల్లలు ఆటోమేటిగ్గా రోజూ ఆ టైమ్‌కల్లా బుక్స్ పట్టేసుకుని చక్కగా చదువుకుంటారు. కొన్నిరోజులు వారు అదే టైమ్‌కి చదువుకునేలా చూడండి. అప్పుడు వారు కూడా ఆ టైమ్ వచ్చేసరికి చక్కగా చదువుకుంటారు. మిగతా టైమ్‌లో వారిని ఇష్టంగా ఆడుకోనివ్వండి.

డిస్ట్రాక్షన్స్ లేకుండా

పిల్లలకి డిస్ట్రాక్షన్స్ అంటే ఫోన్స్, గ్యాడ్జెట్స్ ఉంటాయి. కాబట్టి, వాటికి దూరంగా పిల్లల్ని ఉంచండి. దీంతో పిల్లలు కాన్సంట్రేట్‌గా చదువుకుంటారు. వీడియోగేమ్స్, ఫోన్స్ వంటి వాటికి దూరంగా ఉండడం వల్ల పిల్లలు చక్కగా చదువుకుంటారు. ఎలాంటి పరధ్యానాలు లేకుండా చదువుకునేలా చూడండి. వీలైతే బయటికి వెళ్లి ఆడుకోమనండి. అంతేకానీ, గ్యాడ్జెట్స్, టీవీలకి అతుక్కుపోకుండా చూడండి. దీంతో పిల్లలు యాక్టివ్‌గా ఉంటారు.

కొన్ని గోల్స్ మీరే సెట్ చేయండి

పిల్లలకి ఎప్పుడు ఒకేసారి స్టేట్ ర్యాంకులు తెచ్చుకోమంటే కష్టం. కాబట్టి, వారికి ఇప్పుడు వచ్చే ర్యాంక్ కంటే మెరుగైన ర్యాంక్ తీసుకొచ్చుకుంటే మంచి గిఫ్ట్ ఇస్తానని చెప్పండి. దానికి వారంతట వారే కృషి చేయమని చెప్పండి. దీంతో పిల్లలపై ఒత్తిడి ఉండదు. ఒకట్రెండు ర్యాంకులు ముందుకెళ్తే సరిపోతుంది ట్రై చేస్తారు. అంతేకానీ, ఒకేసారి స్కూల్ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ స్టేట్ ర్యాంకులు తీసుకురావాలని వారిపై ప్రెజర్ తీసుకురావొద్దు. మెల్లిగా మెరుగైన ర్యాంకులు తీసుకొచ్చుకోమని చెప్పండి. దీంతో వారంతట వారే మెల్లిమెల్లిగా ఇంప్రూవ్ అవ్వడమే కాకుండా, దానికోసం ట్రై చేస్తారు.

చదవడానికి ఓ ప్లేస్

టీవీ అదే రూమ్‌లో హాల్లో మనం ఇష్టమైన పనులు చేస్తూ పిల్లల్ని అక్కడే చదువుకోమంటే ఏం చదువుకుంటారు ఆ గందరగోళాల మధ్య. అందుకే, వారికి చదువుకోవడానికి ఓ ప్లేస్ ఏర్పాటు చేయండి. ఓ టేబుల్, లైట్ వంటివి అరెంజ్ చేయండి. దీంతో పిల్లలు కూగా ఎగ్జైటింగ్‌గా ఫీల్ అయి చక్కగా చదువుకుంటారు. చదువకునే టైమ్‌కి ఆటోమేటిగ్గా అక్కడికి వెళ్లి చదువుకోవాలని అలవాటు చేయండి.

ఎంతసేపు చదివామన్నది కాదు

గంటలు గంటలు కూర్చుని బట్టి పట్టడం కాకుండా చదివింది చక్కగా గుర్తుండేలా చదవండి. దీంతో పిల్లలు కూడా కాన్సంట్రేట్‌గా చదువుతారు. చదువుని బట్టిపట్టకుండా ఎంత అర్థమైంది అన్నట్లుగా చదవమనండి. పూర్తిగా అర్థం చేసుకుంటే చక్కగా గుర్తుంటుందని చెప్పండి. దీనికోసం మీరు కూడా వారికి మొత్తం మ్యాటర్‌ని అర్థమయ్యేలా చెప్పండి.







టీ 20 ప్రపంచకప్.. టీం లోకి మహమ్మద్ సిరాజ్

- గాయం కారణంగా వైదొలగిన హర్షిత్ రానా

టీ 20 ప్రపంచకప్‌లో ఆడాలనుకున్న పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రానా కల చెదిరింది. ఇటీవల అద్భుతంగా రాణించి స్క్వాడ్‌లోకి వచ్చిన రానా.. అనూహ్యంగా ఆరంభానికి ముందే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మోకాలి గాయంతో బాధపడుతున్న అతడు వైదొలగడంతో.. అతడి స్థానంలో హైదరాబాదీ పేసర్ మహమ్మద్ సిరాజ్ వరల్డ్‌కప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. బీసీసీఐ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. వైట్‌బాల్ ఫార్మాట్లో విశేషంగా రాణిస్తూ నయా ఆల్‌రౌండర్‌గా ఆవిర్భవించిన హర్షిత్ రానా ప్రపంచకప్ పోటీలకు దూరమయ్యాడు. దక్షిణాఫ్రికాతో వామప్ మ్యాచ్ అనంతరం గాయపడిన అతడు ఇంకా కోలుకోలేదు. మోగాలి గాయంతో ఇబ్బంది పడుతున్న ఈ పేసర్‌ను శుక్రవారం పరీక్షించిన ఫిజియోలు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. రానా స్థానంలో సీనియర్ పేసర్ సిరాజ్‌కు స్క్వాడ్‌లో చోటు దక్కింది. వరల్డ్‌కప్ రేపటి నుంచి ప్రారంభం కానుండగా ముంబైలోని వాంఖడేలో యూఎస్‌ఏతో టీమిండియా తలపడనుంది. భారత టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇసాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, బుమ్రా, అర్షదీప్ సింగ్. వరుణ్ చక్రవర్తి. సిరాజ్.



వైభవ్ విధ్వంసం

ప్రపంచ విజేత 'భారత్ అండర్ 19'

పురుషుల అండర్ 19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత యువ జట్టు టైటిల్ కొట్టింది. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన కుర్రాళ్లు భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(356) విజృంభించగా 100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్క్‌నర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్ 19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా. ఇటీవల రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ ఆసియా కప్, ఆసియా కప్‌లో తేలిపోయిన భారత జట్టు ఏనుగు కుంభస్థలాన్ని కొట్టింది. అజేయంగా అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా అదిరే ఆటతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టైటిల్‌ను ఒడిసిపట్టింది. టాస్ గెలిచిన భారత్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) వీరకొట్టుడుకు ఆయుష్ మాత్రే(53), అభిగ్యాన్ కుందు(40) మెరుపులతో 411 పరుగులతో ఇంగ్లండ్‌పై మానసికంగా పైచేయి సాధించింది. కొండంత స్కోర్ కొట్టిన టీమిండియాకు ఛేదనలో ఇంగ్లండ్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. టాపార్డర్ విఫలమవ్వగా ఇంగ్లండ్ ఓటమి ఖాయమైంది. కానీ, టెయిలెండర్లు అసమాన పోరాటంతో భారత బౌలర్లను విసిగించారు. కానీ.. అంబ్రిష్(356), కనిష్క్(263), దీపేశ్(264) అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. రికార్డు ఛేదనలో ఇంగ్లండ్‌కు ఐదో ఓవర్లోనే అంబ్రిష్ షాకిచ్చాడు. ఓపెనర్ జోసెఫ్ మూరెస్(17)ను బౌల్డ్ చేసి టీమిండియాకు బ్రేకిచ్చాడు. అనంతరం బెన్ మేయ్స్(45) జతగా బెన్ డాకిన్స్(66) బౌండరీలతో చెలరేగాడు. అర్ధ శతకానికి చేరువైన.. బెన్ స్వీప్ షాట్ ఆడిన హెనిల్ పటేల్ క్యాచ్ పట్టగా వెనుదిరిగాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా క్రీజులో పాతుకుపోయిన డాకిన్స్‌ను ఆయుష్ మాత్రే బోల్తా కొట్టించాడు. రాల్ఫీ ఆల్బర్ట్(0) క్రీజులోకి రావడమే ఆలస్యం రనౌటయ్యాడు. కవర్స్‌లో ఆడిన బంతిని ఆపిన వైభవ్ మెరుపు వేగంతో వికెట్ కీపర్ కుందు వైపు విసిరాడు. అతడు వికెట్లను గిరాటేయగా..174కే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ కాసేపటికే దీపేశ్(239) ఓవర్లో ఫర్హాన్ అహ్మద్(1) కుందు చేతికి చిక్కాడు. సెబాస్టియన్ మోర్గాన్ సైతం అతడికే రిటర్న్ క్యాచ్ ఇవ్వగా ఇంగ్లండ్ ఓటమి ఖాయమైంది.



నేటి నుంచే టీ 20 ప్రపంచకప్

ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి సమయం ఆసన్నమైంది. భారత్, శ్రీలంక ఆతిథ్యంలో శనివారం మెగాటోర్నీ మొదలుకాబోతున్నది. బంగ్లాదేశ్‌పై బహిష్కరణ వేటు, భారత్‌తో తాము ఆడేది లేదంటూ పాకిస్థాన్ బీరాలు, ఐసీసీ కఠిన చర్యలు వెరసి మరికొన్ని గంటల వ్యవధిలో ప్రపంచకప్ సమరం మన ముందుకు రాబోతున్నది. మొత్తం 20 జట్లు పోటీపడుతున్న మెగాటోర్నీలో టీమ్‌ఇండియా డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో ఉండగా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా కప్ వేటలో కసిగా ఉన్నాయి. 20 జట్లు నాలుగు గ్రూపులుగా ఐదేసి జట్లతో పోటీపడనున్నాయి. క్రికెట్‌ను అన్ని దేశాలకు విస్తరించాలన్న ఐసీసీ భవిష్యత్ ప్రణాళికల నేపథ్యంలో ఈసారి కొత్త జట్లకు అవకాశం కల్పించారు. ప్రతి గ్రూపులో ఒక్కో జట్టు నాలుగేసి మ్యాచ్‌లు ఆడనుంది. ప్రతీ గ్రూపులో టాప్2లో నిలిచిన జట్లు నేరుగా సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఇందులో నుంచి టాప్4 సెమీ ఫైనల్లో నిలుస్తాయి. మార్చి 8వ తేదీన ఫైనల్ పోరు జరుగనుంది. భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తటస్థ వేదికలో చిరకాల ప్రత్యర్థులు తలపడనునున్నాయి. ఒకవేళ పాక్ ఫైనల్ చేరితే భారత్‌లో కాకుండా శ్రీలంకలో మ్యాచ్ జరుగనుంది. ఈసారి భారత్‌లో మొత్తం ఐదు వేదికలు ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లో మెగాటోర్నీ మ్యాచ్‌లు జరుగనుండగా, శ్రీలంకలో కొలంబో, పల్లెకెలె ఆతిథ్యమివ్వనున్నాయి.



పాకిస్తాన్ జట్టును నిషేధించాలి

- ఐసీసీని కోరిన అనురాగ్ ఠాకూర్

భారత్, శ్రీలంక వేదికగా రేపటి నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. వామప్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో యూఎస్‌ఏతో తలపడనుంది. కానీ.. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌పై మాత్రం అనిశ్చితి కొనసాగుతోంది. ఇండియాతో మ్యాచ్ బాయ్‌కాట్ చేస్తామని పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించగా.. మేము ఆడేందుకు సిద్ధమే అని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తేల్చి చెప్పాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ మాజీ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కొలంబోలో ఇండియాతో మ్యాచ్ ఆడకుంటే పాక్ జట్టుపై నిషేధం విధించాలని ఆయన పేర్కొన్నాడు. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడబోమని బెట్టు చేసినందుకు బంగ్లాదేశ్‌పై వేటు పడింది. అప్పటి నుంచి ఆ దేశ క్రికెట్ బోర్డుకు మద్దతిస్తున్న పాకిస్థాన్ మెగా టోర్నీలో భారత జట్టుతో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని తెలిపింది. అయితే.. టీమిండియా కెప్టెన్ మాత్రం కొలంబో వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నామని.. ఫిబ్రవరి 15న పాక్‌తో మ్యాచ్‌కోసం స్టేడియానికి వెళ్తామని చెప్పాడు. శ్రీలంక బోర్డు సైతం ఇండియాతో మ్యాచ్ ఆడాలని పాక్ బోర్డుకు లేఖ రాసింది. లాహోర్ దాడిని గుర్తు చేస్తూ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయొద్దని కోరింది. అయినా సరే పాక్ బోర్డు స్పందించలేదు. దాంతో, ఎంపిక పద్ధతిన ప్రపంచకప్ ఆడాలనుకున్న పాక్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీ, మాజీ బీసీసీఐ అధ్యక్షుడు అన్నాడు.



టీవీలోనూ 'మిరాయ్' రికార్డులు

సూపర్ హీరో తేజసజ్జా 'మిరాయ్' జైత్రయాత్ర కొనసాగిస్తోంది. థియేటర్లలో ఘనవిజయం సాధించిన ఈ చిత్రం, ఓటీటీ, ఇప్పుడు టెలివిజన్‌లోనూ సంచలన రికార్డులు సృష్టిస్తూ అరుదైన ఘనతను సాధించింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన మిరాయ్ ఫాంటసీ, ఎమోషన్, యాక్షన్ తో థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అనంతరం Hotstar ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోనూ యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల నుంచి భారీ వ్యూయర్‌షిప్‌ను దక్కించుకుంది. ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌తో మరో మైలురాయిని అందుకుంది. స్టార్ మా లో ప్రసారమైన మిరాయ్ టీవీ ప్రీమియర్‌కు 9.1+ టీఆర్పీ నమోదవ్వగా, గరిష్ఠంగా 10.80 టీఆర్పీ పీక్ రేటింగ్‌ను అందుకుంది. 2026లో ఇప్పటివరకు ఏ సినిమాకు లభించని అత్యధిక టీఆర్‌పీగా ఇది రికార్డ్ అయింది. ఓటీటీ రిలీజ్ ల కారణంగా టీవీ వ్యూయర్‌షిప్ తగ్గుతున్న ఈ రోజుల్లో మిరాయ్ అద్భుతం చేసింది. మిరాయ్ హిందీ వెర్షన్ కూడా 2025లో స్టార్ గోల్డ్ లో ప్రసారమైన టాప్ రేటెడ్ చిత్రంగా నిలిచింది. దేశవ్యాప్తంగా సినిమాకు వచ్చిన ఈ స్పందన, సీక్వెల్‌పై ఆసక్తి, డిమాండ్‌ను మరింత పెంచింది. థియేటర్లు, ఓటీటీ, శాటిలైట్.. మూడు మాధ్యమాల్లోనూ ఘన విజయాలు సాధించిన మిరాయ్, తేజ సజ్జాను భారతీయ సినిమా పరిశ్రమలో మోస్ట్ ప్రామిసింగ్ యంగ్ స్టార్ గా నిలబెట్టింది.



మన శంకర వరప్రసాద్ గారు.. ఓటీటీలో వస్తున్నారు

ఈ నెల 11 నుంచి జీ5లో స్ట్రీమింగ్

ఈ ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సాధించిన 'మన శంకర వర ప్రసాద్ గారు' మూవీ ఇప్పుడు డిజిటల్‌లో సందడి చేయటానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ మాధ్యమం జీ5లో ఫిబ్రవరి 11 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. చిరంజీవి, నయనతార జంటగా నటించిన ఈ చిత్రం ఈ సీజన్‌లో విడుదలైన చిత్రాలన్నింటిలో అతి పెద్ద బ్లాక్ బస్టర్‌గా నిలవగా దీని డిజిటల్ హక్కులను జీ5 సొంతం చేసుకుంది. ఇప్పటికే సంక్రాంతికి ప్రకటించినట్లుగా జీ5లో అందుబాటులో ఉన్న అన్నీ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. దీంతో ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులతో పాటు దక్షిణాసియా ప్రేక్షకులను కూడా మెప్పించనుంది. మన శంకర వర ప్రసాద్ గారు సినిమాకు అనీల్ రావిపూడి రైటర్, డైరెక్టర్. మెగా స్టార్ చిరంజీవి పవర్‌ఫుల్ రోల్‌లో కథానాయకుడిగా మెప్పించారు. ఆయనతో పాటు వెంకటేశ్ దగ్గుబాటి, నయనతార, క్యాథరిన్ ట్రెసా తదితరులు ఇతర పాత్రల్లో అలరించారు. బలమైన ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాతో పాటు మంచి యాక్షన్‌ను కూడా కలగలిపి సీట్ ఎడ్జ్ డ్రామాగా ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను రూపొందించారు. ఓ నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ (చిరంజీవి) తనకు దూరమైన కుటుంబాన్ని కాపాడుతూ ప్రేమ, బాధ్యతతో చేసే ప్రయాణంగా ఈ సినిమాలో చూపించారు. చిరంజీవికున్న గొప్ప తిరుగులేని సినీ లెగసీకి దేశవ్యాప్తంగా నయనతార గ్లామర్ అప్పీల్ తోడు కావటంతో ప్రేక్షకులను మెప్పించింది.



'నాగబంధం'.. అబ్దాలి ఫస్ట్ లుక్

విరాట్ కర్ణ హీగా అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం' ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నెల 15న మహాశివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. దీనికి ముందు, ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేశారు బాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుతమైన ప్రజెన్స్ తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషించాడు. 1750లో బ్యాక్ డ్రాప్ లోని ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ, అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పవర్ ఫుల్ గా వుంది. మంచుతో కప్పబడిన యుద్ధభూమిలో తుఫాన్ వాతావరణం మధ్య, భారీ రక్తంతో మచ్చలపడ్డ గొడ్డలిని చేతబట్టి యుద్ధానికి దూసుకెళ్తున్న అబ్దాలీగా రిషభ్ కనిపిస్తారు. అతని వెనుక భారీ సైన్యం, గాలికి చీలిపోతున్న ఆకుపచ్చ యుద్ధ జెండాలు, విలువిద్యకులు, యోధులు, యుద్ధ ఏనుగులు మొత్తంగా ఒక హైవోల్టేజ్ వార్ కాన్వాస్‌ను సృష్టించాయి. చుట్టూ మెరుస్తున్న కళ్లతో ఉన్న తోడేళ్ల గుంపు అతని చుట్టూ చేరడం పాత్రలోని క్రూరత్వాన్ని మరింత పెంచుతోంది. 'నాగబంధం'లో అబ్దాలీని ఆశ, క్రూరత్వంతో నడిచే వ్యక్తిగా కనిపించనున్నారు. హిమాలయాల్లో దాగి ఉన్న మిథికల్ నాగబంధాన్ని స్వాధీనం చేసుకోవడానికి, బ్రాహ్మణులు, పిల్లలు సహా ఎందరి ప్రాణాలనైనా బలి చేయడానికి వెనుకాడని వ్యక్తిగా ఈ పాత్ర ఉండబోతోంది. చరిత్రలో అతడు అత్యంత నిర్దయుడిగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి కావడం విశేషం.రిషభ్ నటనపై దర్శకుడు అభిషేక్ నామా ప్రశంసలు కురిపించారు. "రిషభ్ చేసిన నటన చూస్తే, అబ్దాలీనే తెరపై జీవించినట్టుగా అనిపిస్తుంది. ఈ క్లిష్టమైన పాత్రలో అతడు అద్భుతంగా నటించారు" "అబ్దాలీ లాంటి సవాలుతో కూడిన పాత్రను పోషించడం గౌరవంగా భావిస్తున్నాను. ఆ పాత్ర, అతని లక్ష్యాలను కథకు న్యాయం చేస్తూ చూపించేందుకు ప్రయత్నించాను" అని రిషభ్ అన్నారు.



'బ్లూ ఏంజెల్'

ఇన్‌స్టాగ్రామ్‌లో నభా నటేష్ షేర్ చేసిన తాజా ఫొటోషూట్ అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. రాయల్ బ్లూ కలర్ అవుట్‌ఫిట్‌లో ఆమె మెరిసిపోతున్న తీరు అద్భుతంగా ఉంది. తన మేనిఛాయకు ఆ నీలి రంగు మరింత నిగారింపును ఇచ్చింది. ఈ ఫొటోల్లో ఆమె చూపిస్తున్న హావభావాలు, స్టైలిష్ లుక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, ఫ్యాషన్ సెన్స్‌లో కూడా తనకు సాటిలేరని ఈ అమ్మడు మరోసారి నిరూపించింది. ఈ ఫొటోలకు లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది, 'బ్లూ ఏంజెల్' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200